



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 192 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం 01 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-


# పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం

## - కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఫైర్



- మూసారాంబాగ్ వద్ద కొత్త బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేసి చూపించామన్న సీఎం
- కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని తీవ్ర ఆరోపణ
- ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వెల్లడి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట – మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నూతనంగా నిర్మించిన వంతెనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో సాధ్యం కాని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పూర్తి చేసి చూపిందని పేర్కొన్నారు. వర్షం వస్తే మునిగిపోయే పాత వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు ఆలోచించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో సరైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని, స్థానిక ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, 10 ఎకరాల స్థలంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. బతుకమ్మ కుంట కబ్జాకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరి హస్తముందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు. తాము బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కనీసం ఏడో తేదీ వచ్చినా ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దయనీయ స్థితి నెలకొని ఉండేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు కలిసి కేవలం రూ. 70 వేల కోట్లు అప్పు చేస్తే, కేసీఆర్ ఒక్కరే తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వం చెరువులను కబ్జా చేసి విల్లాలు, ఫామ్‌హౌస్‌లు నిర్మించడం లేదని, కేవలం ఆక్రమణలను తొలగించి జలవనరులను కాపాడుతోందని స్పష్టం చేశారు. గతంలో తనను విమర్శించిన ఉద్యోగులే ఇప్పుడు తమ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రస్తుతం ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన ఉద్యోగులను కోరారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# అమెరికాతో ఉద్రిక్తతలు

## - భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు



- ప్రధాని మోదీతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రత్యేక భేటీ
- ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత్ తన పలుకుబడిని ఉపయోగించాలని విజ్ఞప్తి
- శాంతి స్థాపనకు కృషిని ముమ్మరం చేయాలని నేతల నిర్ణయం
- కష్టకాలంలో అండగా నిలిచినందుకు భారత్‌కు ఇరాన్ ధన్యవాదాలు

▸▸2

# రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారు

## - రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్



- వెలిగొండకు కృష్ణా జలాల తరలింపుపై రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు
- తెలంగాణ ప్రాజెక్టులు ఎండిపోతున్నా ఏపీకి నీళ్లు ఇస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి రేవంత్ విఫలమయ్యారని ధ్వజం
- కృష్ణా బోర్డు ప్రేక్షకపాత్ర పోషిస్తోందని హరీశ్ రావు ఆక్షేపణ

▸▸2

# ఉత్తరాఖండ్‌కు కొత్త ముప్పు

## - 219 'వేలాడే' హిమానీనదాలు!

- ఉత్తరాఖండ్‌లో 219 'వేలాడే' హిమానీనదాలను గుర్తించిన పరిశోధకులు
- వీటిలో మూడో వంతు మంచు అస్థిరంగా ఉందని అధ్యయనంలో వెల్లడి
- ఈ గ్లేసియర్లు కూలితే భారీ వరదలు, విపత్తులు సంభవించే ప్రమాదం
- వాతావరణ మార్పుల వల్లే ఈ ముప్పు పెరుగుతోందని నిపుణుల ఆందోళన

▸▸2



# రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

## - కూనంనేని సంచలన వ్యాఖ్యలు



- మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్న కూనంనేని
- స్వేచ్ఛ లేకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరిక
- సీఎంపై వ్యక్తిగత విమర్శలు సరికాదని కొండా సుస్మితకు సూచన
- రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు ఉండాలన్న కూనంనేని
- కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వెల్లడి

▸▸2

# నిర్భయ తరహాలో ఘోరం

## కదులుతున్న బస్సులో బాలికపై సామూహిక అత్యాచారం



- గ్రేటర్ నోయిడాలో కదులుతున్న బస్సులో బాలికపై గ్యాంగ్ రేప్
- లిఫ్ట్ అడిగితే బస్సులోకి ఎక్కించుకుని అఘాయిత్యం
- బస్సు డ్రైవర్, కండక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- ఢిల్లీలో వదిలేసి పరారైన నిందితులు

**నేటి శుభోదయ, గ్రేటర్ నోయిడా :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2012 నిర్భయ ఘటనను గుర్తుచేసేలా మరో దారుణం గ్రేటర్ నోయిడాలో చోటుచేసుకుంది. కదులుతున్న బస్సులో 16 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో బస్సు డ్రైవర్, కండక్టర్‌ను పోలీసులు అరెస్ట్ ...

▸▸2

# తెలంగాణలో చురుగ్గా రుతుపవనాలు.. పలు జిల్లాలకు హెచ్చరిక



- తెలంగాణలో పలు జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ
- బంగాళాఖాతం ప్రభావంతో చురుగ్గా రుతుపవనాలు
- ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షాలు
- గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలుల హెచ్చరిక

▸▸2

# రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఒప్పుకోకుంటే రాజీనామా చేస్తాం..

## - విజయ్ పార్టీకి కాంగ్రెస్ అల్టిమేటం

- 2029 ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని అంగీకరించాలని టీవీకేకి కాంగ్రెస్ హుకుం
- లేదంటే తమిళనాడు కేబినెట్ నుంచి వైదొలుగుతామన్న కాంగ్రెస్ మంత్రులు
- సీఎం విజయ్‌ను తదుపరి ప్రధానిగా టీవీకే నేతలు ప్రచారం చేయడమే వివాదానికి కారణం



**నేటి శుభోదయ, తమిళనాడు :** తమిళనాడులో అధికార సంకీర్ణ ప్రభుత్వంలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని అంగీకరించకపోతే, తాము కేబినెట్ నుంచి వైదొలుగుతామని మిత్రపక్షమైన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని కాంగ్రెస్ మంత్రులు హెచ్చరించారు. ఈ పరిణామం ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కన్యాకుమారిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి ఎస్. రాజేశ్ కుమార్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. "2029లో రాహుల్ గాంధీయే కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి. ఆయనే తదుపరి ప్రధాని అవుతారు. ఒకవేళ ఈ ప్రతిపాదనను టీవీకే ......

▸▸2

# రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

## - కూనంనేని సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రులకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అన్నారు. మంత్రులు తమ శాఖలపై పూర్తి అధికారం, హక్కులతో పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. వారికి తగిన స్వేచ్ఛ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో కొత్త సమస్యలు తెరపైకి వచ్చి ప్రభుత్వం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను కూనంనేని తప్పుబట్టారు. రాజకీయాల్లో విధానాలపై విమర్శలు చేయడం సహజమేనని అన్నారు. అయితే ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరి కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూ సమస్యలపైనా కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటి ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం అలసత్వంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# ఉత్తరాఖండ్‌కు కొత్త ముప్పు

## - 219 'వేలాడే' హిమానీనదాలు!



మొదటిపేజీ తరువాయి.. హిమాలయ రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ప్రకృతి విపత్తులకు దారితీసే మరో పెనుముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. రాష్ట్రంలోని గర్వాల్ హిమాలయాల్లో ఏకంగా 219 'వేలాడే హిమానీనదాలు' (హ్యాంగింగ్ గ్లేసియర్స్) ఉన్నాయని, వాటిలో మూడో వంతు మంచు నిల్వలు అత్యంత అస్థిరంగా ఉన్నాయని ఈ పరిశోధన తేల్చింది. ఈ వివరాలు అంతర్జాతీయ సైన్స్ జర్నల్ 'నేచురల్ హజార్డ్స్'లో ప్రచురితమయ్యాయి. సాధారణంగా లోయల్లో ఉండే హిమానీనదాలతో పోలిస్తే, నిటారుగా ఉండే కొండ వాలులపై ఉండే ఈ 'వేలాడే హిమానీనదాలు' చాలా బలహీనంగా ఉంటాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో హిమాలయ ప్రాంతం వేగంగా వేడెక్కుతుండటంతో, ఇవి ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ అధ్యయనం ప్రకారం, ఉత్తరాఖండ్‌లో గుర్తించిన 219 హిమానీనదాల మొత్తం 2.39 క్యూబిక్ కిలోమీటర్ల మంచు ఉండగా, అందులో 0.74 క్యూబిక్ కిలోమీటర్ల మేర మంచు అస్థిరంగా ఉన్నట్లు గుర్తించారు. గతంలో 2013లో కేదార్‌నాథ్, 2021లో చమోలీ, 2023లో సిక్కింలో సంభవించిన పెను విపత్తులకు ఇలాంటి హిమానీనదాల విస్ఫోటనాలే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం ఫలితాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ సహకారంతో అత్యంత ప్రమాదకరమైన 13 హిమనద సరస్సులపై నిరంతర నిఘా ఉంచింది.

# తెలంగాణలో చురుగ్గా రుతుపవనాలు.. పలు జిల్లాలకు హెచ్చరిక



మొదటిపేజీ తరువాయి.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో పలు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, దానికి అనుబంధంగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వానలు పడతాయని పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా రోజంతా ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఇక హైదరాబాద్ నగరంలో ఈరోజు మధ్యాహ్నం లేదా సాయంత్రం వేళల్లో పలు చోట్ల ఉరుములతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# అమెరికాతో ఉద్రిక్తతలు

## - భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు

మొదటిపేజీ తరువాయి.. అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్న ఇరాన్–అమెరికా వివాదం పరిష్కారానికి భారత్ చొరవ చూపాలని ఇరాన్ నాయకత్వం అభ్యర్థించింది. కిర్గిజ్‌స్థాన్ వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (SCO) సదస్సు సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ తనకున్న దౌత్యపరమైన సంబంధాలను ఉపయోగించాలని ఆయన మోదీని కోరారు. ఈ సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ.. కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్నందుకు భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా దౌత్య మార్గాన్ని విడనాడి యుద్ధ మార్గాన్ని ఎంచుకుందనీ, ఆ దేశంలోని కొన్ని శక్తులు ఈ వివాదం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. చర్చలు, పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న ఆయన, ఇతర దేశాలు యుద్ధం వైపు వెళ్లకుండా నిరోధించేందుకు భారత్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రధానమంత్రి మోదీ స్పందిస్తూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇరాన్‌తో భారత్ తన దృఢమైన సంబంధాలను కొనసాగించిందని గుర్తుచేశారు. పెజెష్కియాన్‌ను శాంతికాముకుడిగా అభివర్ణించిన మోదీ, శాంతి స్థాపనలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కొందరు యుద్ధం ద్వారా లబ్ధి పొందాలని చూస్తారన్న విషయాన్ని అంగీకరిస్తూనే, శాంతి భద్రతల పరిరక్షణ కోసం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, తుదకు శాంతే విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. హార్ముజ్ జలసంధిలోని లారక్ ద్వీపంలో ఇరాన్ లాంచర్లపై అమెరికా దాడి చేయడం, దానికి ప్రతిచర్యగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణులను ప్రయోగించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ రవాణా, సముద్రయాన రంగాల్లో భారత్‌తో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పష్టం చేసింది.

# రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారు

## - రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

మొదటిపేజీ తరువాయి.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించడం తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ మేరకు సోమవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు. వరద నీరు లేకున్నా, ఎటువంటి కేటాయింపులు లేకుండానే కృష్ణా బేసిన్ వెలుపలి ప్రాంతాలకు ఏపీ ప్రభుత్వం వెలిగొండ ద్వారా నీటిని యథేచ్ఛగా తరలిస్తోందని హరీశ్ రావు ఆక్షేపించారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సాగునీటి ఎద్దడి ఏర్పడి భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు ఎండిపోతుంటే, ఏపీ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలించుకుపోవడం తెలంగాణ రైతాంగ హక్కులపై దాడి చేయడమేనని మండిపడ్డారు. ఇప్పటికే మల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ద్వారా తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలించుకుపోయిందని, ఇప్పుడు వెలిగొండ వంతు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రాంత ఆయకట్టుకు నీరందించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఏపీ చర్యలపై ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ఇది ఏపీకి పరోక్షంగా సహకరించడమేనని ఆరోపించారు. నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సైతం నిర్లిప్తంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ వివాదంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీపై ఒత్తిడి తీసుకువచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపేలా చూడాలని, తద్వారా ఆయకట్టుకు నీరందించాలని కోరారు.

# నిర్భయ తరహాలో ఘోరం..

## - కదులుతున్న బస్సులో బాలికపై సామూహిక అత్యాచారం

మొదటిపేజీ తరువాయి.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2012 నిర్భయ ఘటనను గుర్తుచేసేలా మరో దారుణం గ్రేటర్ నోయిడాలో చోటుచేసుకుంది. కదులుతున్న బస్సులో 16 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో బస్సు డ్రైవర్, కండక్టర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 4న జరిగిన ఈ అమానవీయ ఘటనకు సంబంధించిన వివరాలు ఇప్పుడు దేశాన్ని ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురికి చెందిన 16 ఏళ్ల బాలిక, చదువు విషయంలో తల్లి మందలించడంతో ఇంట్లో చెప్పకుండా నోయిడాలోని తన బంధువుల ఇంటికి బయలుదేరింది. అయితే, చీకటి పడటం, భారీ వర్షం కురుస్తుండటంతో నోయిడాలోని ప్యారి చౌక్ వద్ద బస్సు దిగింది. అప్పటికే రాత్రి 9 గంటలు కావొచ్చింది. తాను చేరాల్సిన గమ్యం ఇంకా 25 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలుసుకుని, వర్షంలో తడుస్తూ ఒంటరిగా నిల్చుంది. ఆ సమయంలో అటుగా వస్తున్న ఓ ప్రైవేట్ బస్సు ఆమె దగ్గర ఆగింది. అది లాంగ్ డిస్టెన్స్ ప్రయాణాల కోసం ఉపయోగించే స్లీపర్ బస్సు కావడం, అందులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడం గమనార్హం. తాము కూడా నోయిడా సెక్టార్ 63 వైపే వెళుతున్నామని కండక్టర్ చెప్పడంతో బాలిక బస్సు ఎక్కింది. వాస్తవానికి ఆ బస్సు గ్రేటర్ నోయిడాలోని సూరజ్‌పూర్‌లోని ఓ వర్క్‌షాప్ నుంచి తిరిగి వస్తోంది. బస్సు కదలడం ప్రారంభించిన కొద్దిసేపటికే కండక్టర్ అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే చంపేస్తామని డ్రైవర్, కండక్టర్ ఆమెను బెదిరించారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణం తర్వాత, బాధితురాలిని ఢిల్లీలోని కశ్మీరీ గేట్ వద్ద రింగ్ రోడ్ సమీపంలో వదిలేసి పరారయ్యారు. ధైర్యం కూడగట్టుకున్న బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తక్షణమే దర్యాప్తు ప్రారంభించారు. బస్సు డ్రైవర్ కుల్దీప్ (39), కండక్టర్ సందీప్ (26)లను ఉత్తర ఢిల్లీలోని తిమార్‌పూర్‌లోని ఓ పార్కింగ్ స్థలంలో అరెస్ట్ చేశారు. విశ్వనాథ్ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ బృందం బస్సులో బాధితురాలి వెంట్రుకలను గుర్తించింది. స్లీపర్ బస్సు కావడంతో బెర్తులకు కర్టెన్లు ఉండటాన్ని నిందితులు తమకు అనుకూలంగా మార్చుకున్నారని పోలీసులు తెలిపారు. బస్సు ప్రయాణించిన మార్గంలోని సీసీటీవీ ఫుటేజీని సేకరించి దర్యాప్తును వేగవంతం చేశారు. నిందితులు గత రెండేళ్లుగా ఇదే ట్రావెల్స్‌లో పనిచేస్తున్నట్లు తెలిసింది.

# రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఒప్పుకోకుంటే రాజీనామా చేస్తాం..

## - విజయ్ పార్టీకి కాంగ్రెస్ అల్టిమేటం

మొదటిపేజీ తరువాయి.. అంగీకరించడానికి నిరాకరిస్తే, కేబినెట్‌లో ఉన్న ఇద్దరు కాంగ్రెస్ మంత్రులం తక్షణమే రాజీనామా చేసి బయటకు వస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ లక్ష్యం ఇదేనని, కార్యకర్తలందరూ దీనికే ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు.

**వివాదానికి కారణమేమిటి?**

ఇటీవల కాలంలో పలువురు టీవీకే నేతలు తమ అధినేత, సీఎం విజయ్‌ను జాతీయ స్థాయి నేతగా, భవిష్యత్ ప్రధానిగా అభివర్ణించడమే ఈ వివాదానికి ఆజ్యం పోసింది. మానవ వనరుల శాఖ మంత్రి డి. శరత్‌కుమార్ ఏకంగా అసెంబ్లీలోనే మాట్లాడుతూ "విజయ్ తదుపరి భారత ప్రధాని" అని వ్యాఖ్యానించారు. మరో మంత్రి, ఆధవ్ అర్జున మాట్లాడుతూ దేశానికి దక్షిణాది నుంచి ప్రధాని రావాల్సిన అవసరం ఉందని వాదించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే ఘనవిజయం తర్వాత విజయ్ నాయకత్వంపై జాతీయ స్థాయిలో ఆసక్తి పెరుగుతోందని మరికొందరు టీవీకే నేతలు పేర్కొంటున్నారు. ఈ ప్రచారమే కాంగ్రెస్ పార్టీకి తీవ్ర ఆగ్రహం తెప్పించింది.

**కాంగ్రెస్ బలం.. వైఖరి**

టీవీకే నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ గట్టిగా స్పందించింది. 2029 ఎన్నికలకు రాహుల్ గాంధీ మాత్రమే తమ ఏకైక జాతీయ అభ్యర్థి అని ఉన్నత విద్యాశాఖ మంత్రి పి. విశ్వనాథన్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు పునరుద్ఘాటించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడినప్పుడు, ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ మద్దతుతోనే టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ మద్దతు కారణంగానే దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి తమిళనాడు కేబినెట్‌లో చోటు దక్కింది. ఈ రాజకీయ బలాన్నే కాంగ్రెస్ ఇప్పుడు గుర్తు చేస్తోంది.

2024లో నటుడు విజయ్ ప్రారంభించిన టీవీకే పార్టీ, పోటీ చేసిన తొలి ఎన్నికల్లోనే అనూహ్య విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే, 2029 లోక్‌సభ ఎన్నికలకు ఇంకా మూడేళ్లకు పైగా సమయం ఉన్నప్పటికీ, ప్రధాని అభ్యర్థిపై ఇప్పటి నుంచే మొదలైన ఈ చర్చలు సంకీర్ణ ప్రభుత్వంలో స్పష్టమైన విభేదాలకు దారితీస్తున్నాయి. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో తమిళనాడు రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు కారణమవుతాయోనని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా

- కేశంపేట మండల లబ్ధిదారులకు సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**కేశంపేట, ఆగస్టు 31, నేటి శుభోదయ :** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో భరోసా కల్పిస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఆరోగ్యం, సంక్షేమం, ఆర్థిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, అల్వాల్ సర్పంచ్ సురేష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్లనమోని గిరి యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ రావుల పెంటయ్య, కేశంపేట గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ రమణ గౌడ్, ప్రకాష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీపతి కుటుంబానికి దాతల ఆపన్నహస్తం



**నేరేడ్‌మెట్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** అనారోగ్యంతో బాధపడుతూ కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితిలో ఉన్న లక్ష్మీపతి కుటుంబానికి పలువురు దాతలు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న దాతలు స్పందించి తమవంతు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా షేక్ ఫరీద్ రూ.3,000, అబ్దుల్ ఖరీం రూ.1,000, బాలకృష్ణ రూ.500, లావణ్య రూ.500, విజయ రూ.500, సాంబరాజు రూ.500, మెకానిక్ శ్రీనివాసు రూ.1,000, పాషా భాయ్ మెకానిక్ రూ.500, నరేష్ (ప్లంబర్) రూ.500, సాయి ముదిరాజ్ రూ.1,000, వేణుగోపాల్ రూ.500, యూసుఫ్ మెకానిక్ రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అలాగే శ్రీనివాస్ లాల్వాని 25 కిలోల బియ్యం బ్యాగుతో పాటు ఇంటి నిత్యావసర సరుకులను అందజేశారు. దాతల నుంచి మొత్తం రూ.10,500 నగదు సేకరించారు.సేకరించిన నగదు, బియ్యం, నిత్యావసర సరుకులను సోమవారం లక్ష్మీపతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఆపత్కాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి సహాయం చేసిన ప్రతి దాతకు లక్ష్మీపతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.పేద కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో స్పందించి సహాయహస్తం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వానికి నిదర్శనమని, దాతల సహాయం లక్ష్మీపతి కుటుంబానికి భరోసా, ధైర్యాన్ని కల్పించిందని తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పతకాలు స్థానిక సమస్యలు భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- సీపీఐఎం పార్టీ మండల కార్యదర్శి పాలెంపల్లి నరసింహ
- సిపిఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య
- యాచారం మండల కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా






**ఇబ్రహీంపట్నం ఆగస్టు 31, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోనిధర్మన్న గూడ పెద్ద తుండ్ల మధ్యలో వున్న రోడ్ కు నిధులు మంజూరు చేయాలనీ గ్రామంలో భూ సమస్యలు డ్రైనేజి సమస్యలు పరిస్కారం చేయాలనీ గ్రామంలో పాదయాత్ర సిపిఐఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సమస్యలు పరిస్కారం చేయాలనీ ఈరోజు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ముక్యంగా సింగారం తాటిపర్తి కుర్మిద్ద నందివనపర్తి గ్రామాలల్లో 1400 ఎకరాల భూమి క్షిత కౌల్ దారు చట్ట ప్రకారంగా పట్టాలు చేయాలనీ. ధర్మన్న గూడా తో పాటు అనేక గ్రామాలల్లో రైతులు కొనుగోలు చేసిన భూములకు ఆర్ ఓ ఆర్ కింద పట్టాలు చేయాలని ఫార్మాలో నిషేధిత జాబితాలో పెట్టిన రైతుల పేర్లు తీసివేయాలి.బాండెడ్ భూములు రైతులతో పాటు అనేక మంది రైతులు భూభారతిలో దరకాస్తులు చేసి నారికి ఇప్పటికి పరిస్కారం కాలేదు కొత్తపసు పుస్తకాలు ఇవ్వలేదు. ఇండ్ల స్థలాలు లేనివారికి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. ఆసరా పెన్షన్స్ ఇప్పుడు ఇస్తున్న విడో ఒంటరి మహిళలు వికలాంగుల తో పాటు వృద్దులకు కూడా ఇవ్వాలి రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువులు సప్పిడితో ఇవ్వాలి ధర్మన్న గూడా పెద్దతుండ్ల మధ్యలో వున్నా రోడ్ కు నిధులు మంజూరు చేయాలి అన్ని గ్రామాల్లో నెలకొని వున్నా అంతర్గత రోడ్స్ డ్రైనేజి సమస్య పరిస్కారం చేయాలి. ధర్మన్న గూడాలో గ్రామం పక్కనే వున్నా మురికి నీరు దుర్వసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కవునా వెంటనే డ్రైనేజీ వేసి సమస్య పరిస్కారం చేయాలి త్రాగు నీరు 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ఇప్పుడు వున్నా జనాభా లెక్క ప్రకారం నీళ్లు ఇవ్వాలి ఉపాధి హామీలో నూతనంగా తెచ్చిన జి రామ్ జి 2026 చట్టాన్ని రద్దు చేయాలి 4 లేబర్ కోర్డులను రద్దు చేయాలి నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి స్కూల్లు హాస్టల్ హాస్పిటల్ వున్నా సమస్యలు గ్రామాలల్లో వున్నా భస్తి ధవాఖాన లు అభివృద్ధి చేయాలి అని ధర్నా అనంతరం ఎంపీడీవో రాధ రాణికి వివిధ డిమాండ్లతో మెమో రండం ఇవ్వడం జరిగింది. ఎం బాల్ రాజ్ మండల కమిటీ సభ్యులు అధ్యక్ష తన జరిగిన కార్యక్రమం లో ఏ నర్సింహా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.పి అంజయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యక్రమం వర్గ సభ్యులు ఏ జంగయ్య చందు నాయక్ మండల నాయకులు కె తావు నాయక్ పి వెంకటయ్య మాజీ మండల ఉపాధ్యక్షులు ఎం శ్రీమన్నారాయణ మాజీ సర్పంచి ఎం భాషయ్య శాఖ కార్యదర్శులు పి రమేష్ ఎం సురేష్ మాజీ ఉప సర్పంచి కె పాండు చారి రాములు సత్తయ్య గోపాల కృష్ణ ఆనంద్ రామారావు రమేష్ జంగారెడ్డి k జంగయ్య జె సంజీవ కృష్ణ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ** డిగ్రీ విద్యార్థినులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు జీవితం లో స్థిరపడటానికి సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని ఎస్ ఆర్ బి జీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.ఎల్.ఎన్ శాస్త్రి అన్నారు.సోమవారంనాడు కళాశాల మహిళా సాధికారత విభాగం కళాశాల విద్యా కమిషనరేట్ తో ఎం.ఓ.యు కలిగిన లాంచ్ గర్ల్స్ సంస్థ నిర్వహించిన కెరీర్ రెడి నెస్ అవగాహన కార్యక్రమం లో ఆయన విద్యార్థులకు సందేశాన్ని అందించారు.సంస్థ ప్రతినిధులు ప్రియాంక లహరి విద్యార్థినులకు తమ సంస్థ అందించే అవగాహన రూపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా.ఉదయలక్ష్మి , సభ్యులు డా.బి.కవిత,ఆర్ కోటమ్మ , వివిధ విభాగాల మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి మృతదేహం స్వస్థలానికి తరలింపు



**నేరెడ్ మెట్ , ఆగస్టు 31, నేటి శుభోదయ :** మల్కాజిగిరి కాకతీయ నగర్‌కు చెందిన నెల్సన్ పాల్ తమిళనాడులోని వేలాంకన్నీ చర్చి సమీపంలో గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హ నుమ ంత రావు స్పందించి తమిళనాడు ప్రభుత్వ కలెక్టర్‌తో మాట్లాడి మృతదేహాన్ని స్వస్థలానికి తరలించే ఏర్పాట్లు చేశారు.హనుమంతరావు తన సొంత ఖర్చులతో అంబులెన్స్ ద్వారా నెల్సన్ పాల్ పార్థివదేహాన్ని కాకతీయనగర్‌లోని ఆయన స్వగృహానికి తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో స్పందించి కుటుంబానికి అండగా నిలిచిన ఆయన సేవలను స్థానికులు అభినందించారు.

## కేశంపేట జెడ్పీహెచ్ఎస్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడి కొరత.. విద్యార్థులకు ఇబ్బందులు




**కేశంపేట, ఆగస్టు 31, నేటి శుభోదయ :** కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఉన్నప్పటికీ, విద్యార్థులకు శారీరక విద్య, క్రీడా శిక్షణ అందించే ప్రత్యేక ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల క్రీడా ప్రతిభకు ఆటంకం కలుగుతోందని తెలిపారు.క్రీడల్లో ఆసక్తి, ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించడం, వివిధ పోటీలకు సిద్ధం చేయడం వంటి కార్యక్రమాలు సక్రమంగా సాగడం లేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ముఖ్యంగా మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందడం లేదన్నారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించి సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

# కావాలని ఒక పథకం ప్రకారంగా ఓటు తొలగించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం పెట్టుకున్నది : మహమ్మద్ సలాం



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఒక పథకం ప్రకారంగా ప్రజలను ఇబ్బంది పెడుతూ వాళ్ల ఓట్లను తొలగించే కార్యక్రమాన్ని పెట్టుకున్నారని కేవలం ఒక అక్షరం తేడా ఉన్న గతంలో ఇట్లా ఎందుకు ఉన్నది, ఇప్పుడు ఎందుకు ఇట్లా వస్తుంది అని చెప్పి అని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. మన స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ఎన్నికలు జరిగినాయి ఎన్ని ఓటర్ లిస్ట్ వచ్చినాయి కానీ ఇట్లాంటి ఇబ్బంది ఎప్పుడూ జరగలేదు ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ టి ఎస్ సి మైనార్టీల ఓట్ల తొలగించడం కోసం ఈ ప్రక్రియను పెట్టుకున్నారని ఫోటోల దగ్గర నుంచి జిరాక్స్ లోని మరియు ఒక పూట కూలి పని వదులుకొని ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించాలి గతంలో ఓటు కోసం అప్లై చేసుకోండి అని చెప్పి 2002 ఆ ప్రూఫ్ లు కావాలంటే కిందనో మీద పడి అందిస్తున్నారని ప్రజలకి వేధిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముహ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. సోమవారం పేర్లు తప్పు ఉన్నాయని అక్షరాలతో ఉన్నాయని ఇంటిపేరు మారిందని నోటీసులు పంపించారు. ఖమ్మం నగరంలో ఉన్న మామిళ్ళగూడెంలో ఉన్నటువంటి కరెంట్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఒకేసారి కౌంటర్స్ పెట్టి వందలాది మంది ప్రజలను ఒకే చోట చేర్చుకున్నారు, అలా కాకుండా ఇంటి ఇంటికి తిరిగి ఆ బూత్ లెవెల్ ఆఫీసర్ ని వాళ్లే కరెక్షన్ చేసుకోవాలని ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని వాళ్ళ ఖర్చులు మీరు ఆలోచించాలని అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చింతకుంట్ల దుర్గానాథ్, ఎస్కే సైదా, ఎండి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు తేలపాట్టు క్రిష్ణయ్యకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగ దంపతులు తేలపొట్టు క్రిష్ణయ్య, ప్రమీల కుటుంబానికి 5000/–, పండ్లు అందజేశారు. సైకిల్స్ కి ఫంచర్లు వేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రిష్ణయ్య పుట్టుక తోనే దివ్యాంగుడు అలాగే దివ్యాంగురాలు అయిన ప్రమీలను వివాహం చేసుకుని ఇద్దరు పిల్లలతో గొల్లగూడెం గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో క్రిష్ణయ్యకు కాళ్ళు చేతులు చచ్చుబడి ఆర్థిక భారంతో కుటుంబం గడవడం కష్టంగా ఉండడంతో మార్పు స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్ రావుకు విషయం తెలియజేయడంతో సోమవారం రోజున గొల్లగూడెంలోని క్రిష్ణయ్య నివాసంకు వెళ్ళి మార్పు స్వచ్ఛంధ సంస్థ తరపున క్రిష్ణయ్య కుటుంబానికి 5000/– ఆర్థిక సహాయం, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి క్రిష్ణయ్య కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంధ సంస్థ సభ్యులు గుండ్ల గోపాలకృష్ణ , సంగెపు యాలాద్రి, అనుమోలు చంద్రం, జాలాది తిరుపతిరావు, గుత్తికొండ శ్రీనివాస్ రావు, గుత్తికొండ శ్రీదేవి, క్రిష్ణయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

- **ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: డీఆర్వో మాలతి**



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 31 , నేటి శుభోదయ :** ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలతి ఆదేశించారు. ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, జిల్లా న్యాయ అధికారి పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 86 దరఖాస్తులు అందినట్లు డీఆర్వో తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట విజయవంతం చేయండి : మాజీ ఎంపీ నామ

- **కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి : మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 2వ తేదీ నాటికి వెయ్యి రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పోరుబాట నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని నామ విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు మద్దతు ధర, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, యూరియా కొరత, పంటల కొనుగోళ్లలో ఇబ్బందులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, మహిళలకు ఇచ్చిన హామీల అమలు వంటి అంశాలను నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మందగించాయని నామ పేర్కొన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు పార్టీ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం వివిధ స్థాయిల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చార్జిషీట్ కార్యక్రమం, అలాగే నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీలపై వైఫల్యాలను ఎండగట్టడం, 3న వ్యవసాయ విధ్వంసంపై నిరసన, 22ఏ నిషేధిత భూముల కోసం అర్బన్ ఏరియాల్లో ధర్నాలు, 4న వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సులు, మహిళలకు రూ.2,500, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పు, 5న విద్యార్థులు, యువతకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ కోసం నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 6న పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుధ్యంపై నిరసనగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు, 7న ప్రజావాణిలో జిల్లా, మండల కేంద్రాల్లో 420 హామీల అమలుపై వినతిపత్రాలు ఇవ్వాలని, 8న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, ప్రెస్‌మీట్, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నామ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేలా పార్టీ శ్రేణులు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నామ కోరారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- **ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**



**ఖమ్మం, ఆగస్టు 31, నేటి శుభోదయ :** ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లాలో ఉన్న విద్య, వైద్య, ఇతర అంశాలను సూచిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, జిల్లా పరిధిలో సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయతీకి చెందిన సంతోష్ లకావత్ గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కాలంలో సుమారు 9 లక్షల రూపాయల వరకు జరిగిన బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ, ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిప్యూటీ సీఈఓ ఖమ్మంకు రాస్తూ సెప్టెంబర్ 9 నాటికి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు తన కుమార్తె పాశం ప్రియమణిని లంకపల్లి బిసి గురుకులం నుంచి రెబ్బవరం బీసీ గురుకులం పాఠశాలకు మార్చాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బిసి సంక్షేమ అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి బుచ్చమ్మ తన భర్త మరణించిన తర్వాత తనకు తెలియకుండా భర్త పేరు మీద ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమి తన కుమారుడు, కోడలు వారి పేరు మీద పాస్ పుస్తకం చేయించుకున్నారని, ఇప్పుడు తన సంరక్షణకు కూడా ఎటువంటి సహాయం చేయడం లేదని తన పోషణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి.

## - హైకోర్టు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ వినతి.





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 31, నేటి శుభోదయ :** భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని భద్రాచలం బార్ అసోసియేషన్ హైకోర్టు న్యాయమూర్తులను కోరింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ జె. శ్రీనివాసరావు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీమపాక నగేష్, జస్టిస్ ఖాజా శరత్‌లకు న్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు.భద్రాచలం, మణుగూరు పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో 600కు పైగా సెషన్స్ ట్రయల్ కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కేసుల విచారణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో న్యాయవాదులు, కక్షిదారులు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజలకు న్యాయం మరింత చేరువగా, సత్వరంగా అందేలా భద్రాచలాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే భద్రాచలం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల హాలులో ఏసీలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి, పరిశుభ్రమైన క్యాంటీన్, జిరాక్స్ సదుపాయం తదితర మౌలిక వసతులు కల్పించేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. భద్రాచలం ప్రాంత ఆధ్యాత్మిక, చారిత్రక, భౌగోళిక, గిరిజన ప్రాధాన్యతతో పాటు రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదో షెడ్యూల్ పరిధిలోని ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని న్యాయవ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, హైకోర్టు న్యాయవాదులు పీవీ కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాది పోకల మోహన్‌కృష్ణ, ముత్యాల ప్రవీణ్, బి. రామకృష్ణ, వలవల సురేష్‌కుమార్, ఏ. రజని, దన్నాన తరుణ్‌నాయుడు, హైమావతి, కళ్యాణ్, మాజీ జీపీ నల్లమోతు రాము తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ అప్రజాస్వామికం

- బీజేపీ తీరుకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జెడ్ పి సెంటర్ నందు గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ
- డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మరియు అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు ఒక ప్రకటనలో తెలిపారు.హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ర్యాలీ వేదిక వద్ద బీజేపీ–ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్పడిన కులతత్వ శుద్ధీకరణ ఆచారాన్ని ఖండిస్తూ, దోషులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయడం ప్రజాస్వామ్యబద్ధమైనదన్నారు. అయితే దోషులపై చర్యలు తీసుకోకుండా, బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో ఉత్తరాఖండ్ పోలీసులు రాహుల్ గాంధీపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.రాజ్యాంగ విలువలను అవమానించిన వారిని రక్షించేందుకు బీజేపీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆయుధంగా వాడుకుంటోందని, కుల వివక్షకు వ్యతిరేకంగా మాట్లాడేవారిని అణచివేయాలని చూస్తోందని మండిపడ్డారు. ఏఐసీసీ ఆదేశానుసారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మంగళవారం ఉదయం 10.30 నిమిషాలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడి భవన్ నుండి జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, జిల్లా ,నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బీజేపీ కక్షపూరిత రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వ వేధింపులకు భయపడదని, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులు మండల, పట్టణ కేంద్రాలలో నిరసన ర్యాలీ లు నిర్వహించాలని పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్.

# కౌకూర్ మోడల్ మార్కెట్ కోసం ఐదోరోజు ప్రజా ఉద్యమం

**మల్కాజ్‌గిరి, ఆగస్టు 31, నేటి శుభోదయ :** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ, భవనాన్ని పూర్తిగా ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ప్రజా ఉద్యమం ఐదో రోజూ కొనసాగింది. కౌకూర్ ప్రాంతానికి కీలకమైన ఈ ప్రజా ఆస్తిని ఎక్సైజ్ కార్యాలయానికి కేటాయించవద్దంటూ స్థానికులు, నాయకులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. కౌకూర్ మోడల్ మార్కెట్ భవనం స్థానిక ప్రజల అవసరాలను తీర్చేలా వినియోగించాల్సిన ప్రజా ఆస్తి అని అన్నారు. ఈ భవనంలో ఎంఎంసీ వార్డు కార్యాలయం, పల్లె దవాఖాన, గ్రంథాలయం, వ్యాయామ శాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా స్థానికులకు పరిపాలనా సేవలు అందుబాటులోకి రావడంతో పాటు, పేదలకు వైద్య సేవలు, విద్యార్థులకు చదువుకునే వసతి, యువతకు వ్యాయామ సౌకర్యం కల్పించినట్లవుతుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాల కోసం నిర్మించిన భవనాన్ని ఇతర శాఖకు కేటాయించడం సరికాదని మల్లికార్జున్ అన్నారు. “మా ప్రాంత ప్రజా ఆస్తిని ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా అవసరాలకు వినియోగించే వరకు పోరాటం ఆపేది లేదు. రోజురోజుకూ ఉద్యమానికి ప్రజల మద్దతు పెరుగుతోంది. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే వార్డు కార్యాలయం, పల్లె దవాఖాన, గ్రంథాలయం, వ్యాయామశాల అవసరం ఉంది. ఎక్సైజ్ కార్యాలయం మాత్రం వద్దు” అని స్పష్టం చేశారు.కౌకూర్‌లోని ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం స్థానికులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పరిగణనలోకి తీసుకుని మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా అవసరాలకే కేటాయించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో అర్కలగూడెం సతీ రెడ్డి, సమల మాధవ రెడ్డి, తవిటి వేణుగౌడ్, గోమారం ప్రభాకర్ రెడ్డి, మేట్టు బల్వంత్ రెడ్డి, విజయ్ ముదిరాజ్, ఎస్. శంకర్, తివారీ, అబ్దుల్ సలాం, నవీన్‌కుమార్, చందు,



నక్క శివ, మనీష్, లక్ష్మణ్, మహేందర్, వేణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు సదా లక్ష్మి, తులసి, భవాని, బుర్రమ్మ, భార్గవి, ప్రియాంక, సుజాత తదితరులు హాజరై ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# సెప్టెంబర్ 7న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద గిరిజనుల మహా ధర్నా : భూక్యా వీరభద్రం

- కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మహా ధర్నా



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఏఏఆర్ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గిరిజనుల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏఏఆర్ఎం జాతీయ కమిటీ సభ్యులు, తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు.మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులను, గిరిజనుల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్ఆర్ఏ) సమర్థవంతంగా అమలు చేయకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో కార్పొరేట్ సంస్థలకు అవకాశాలు కల్పించడం వల్ల గిరిజనుల హక్కులు, జీవనోపాధి, భూమి, అటవీ వనరులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గిరిజనుల విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగిన స్థాయిలో బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యాభివృద్ధికి అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను తగిన సంఖ్యలో కేటాయించడంతో పాటు, ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.గిరిజనుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, విద్య–వైద్య రంగాలకు తగిన నిధులు, ఉద్యోగాల భర్తీ తదితర డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని గిరిజనులు, ప్రజాస్వామ్యవాదులు, సామాజిక ఉద్యమాల శ్రేణులకు భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ నాయక్, భూక్యా శ్రీనివాస్, గుగులోత్ నాగేశ్వరరావు డి.బిక్షం నాయక్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ పాఠశాలలో అత్యంత వైభవంగా ‘తెలుగు భాషా దినోత్సవం’, ‘జాతీయ క్రీడా దినోత్సవం’ వేడుకలు



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో ‘తెలుగు భాషా దినోత్సవం’ (తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి), ‘జాతీయ క్రీడా దినోత్సవం’ (భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి) వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ ఉమ్మడి వేడుకలకు పాఠశాల ఛైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కే నీలిమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "మన మాతృభాష అయిన తెలుగును పరిరక్షించుకోవడం, దాని గొప్పతనాన్ని తర్వాతి తరాలకు అందించడం మనందరి బాధ్యత. అదే సమయంలో శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి" అని పిలుపునిచ్చారు.పాఠశాల డైరెక్టర్ కే నీలిమ మాట్లాడుతూ "భాష సంస్కృతికి ప్రతీక అయితే, క్రీడలు క్రమశిక్షణకు, జట్టు భావన కు ప్రతీకలు. సర్వజ్ఞ పాఠశాలలో విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ, మాతృభాషా ప్రాముఖ్యతను క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు తెలుగు భాషా విశిష్టతను తెలిపే నాటికలు, పద్య పఠనం, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అలాగే వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు ఛైర్మన్, డైరెక్టర్ ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పిఈటిలు) విద్యార్థులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పద్మశాలి సేవ సంఘం గౌరవ అధ్యక్షులు గా ఎల్లే రామూర్తి

- అధ్యక్షులు గా బండారి సదానందం




**మ ంథ ని/ రామ గిరి, ఆగస్టు-31, నేటి శుభోదయ :** మంథని డివిజన్ రామగిరి మండలం పద్మశాలి సేవా సంఘం నూతన మండల కార్యవర్గాన్ని ఆదివారం సాయంత్రం రాణి రుద్రమదేవి స్టేడియం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బండారి సదానందం, ఉపాధ్యక్షుడిగా చిలువేరు స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు వైకుంఠం గౌరవ అధ్యక్షుడిగా ఎల్లే రామ్మూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బండారి సదానందం మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభ్యున్నతి, సంఘ సభ్యుల సంక్షేమం, సమాజంలో ఐక్యత సాధనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని పద్మశాలి కుటుంబాలందరినీ కలుపుకుని సంఘాన్ని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. పేద కుటుంబాల సంక్షేమం, యువత అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటుతో మండలంలో పద్మశాలి సేవా సంఘం కార్యకలాపాలు మరింత విస్తృతం కానున్నాయని సంఘ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, రామగిరి మండల మాజీ అధ్యక్షులు కుంట శ్యామ్, నాయకులు దంతుల రవి, బైరి శంకర్, కుంట చక్రి తదితరులు పాల్గొన్నారు

## పోతునూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 31 ,నేటి శుభోదయ :** సిరికొండ మండలం పోతునూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల మంజూరు, పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రూరల్ ఎమ్మెల్యే శ్రీ భూపతి రెడ్డి గారికి గ్రామ ప్రజల తరపున, గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింబన్న, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గంగాధర్ గౌడ్, వినోద్, దశరథ్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు స్వప్న, రేషన్ డీలర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు

- ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయొద్దు.. అధికారులకు జోనల్ కమిషనర్ ఆదేశం



**మల్కాజ్‌గిరి, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, ఫిర్యాదుదారులకు త్వరితగతిన ఉపశమనం కల్పించాలని మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.మల్కాజ్‌గిరి జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ కమిషనర్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్ల నుంచి ప్రజలు తమ సమస్యలపై మొత్తం 29 ఫిర్యాదులను సమర్పించారు. ఇందులో కీసర సర్కిల్ నుంచి అత్యధికంగా 13 ఫిర్యాదులు అందగా, మౌలాలి సర్కిల్ నుంచి 9, అల్వాల్ సర్కిల్ నుంచి 3, బోయిన్‌పల్లి సర్కిల్ నుంచి 2, మల్కాజ్‌గిరి సర్కిల్ నుంచి 2 ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజావాణిలో స్వీకరించిన అన్ని ఫిర్యాదులను జోనల్ కమిషనర్ సమీక్షించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు వీలైనంత త్వరగా పరిష్కారం అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ (ఎలక్ట్రికల్) జి. కవిత, వెటర్నరీ ఆఫీసర్ డా. టి. సంజయ్, డీడీ (యూబీడీ) బి. శ్రీధర్ రావు, డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) టి. ప్రశాంతి, ఏఎంఓహెచ్ డా. మంజుల తదితర అధికారులు పాల్గొన్నారు.

## సాయి శ్రీజిత్ సత్తాతో త్రివేణికి స్వర్ణ కాంతులు

**- రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం**




**ఖమ్మం, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
జాతీయ క్రీడా దినోత్సవం–2026 పురస్కరించుకుని నిర్వహించిన " ఏస్ ప్రో ఇన్విటేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ "లో త్రివేణి పాఠశాల విద్యార్థి కె. సాయి శ్రీజిత్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. బంగారు పతకం సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశాడు. ఈ పోటీలను లసానియాస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ, ఛాంపియన్స్ స్కేటింగ్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కూడా త్రివేణి విద్యాసంస్థల్లో సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతిష్ఠాత్మక రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమని, సాయి శ్రీజిత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. సాయి శ్రీజిత్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలసిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ –ఉపాధ్యాయులు, విద్యార్థినీ–విద్యార్థులు సాయి శ్రీజిత్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బాధలో ఉన్న కుటుంబాలకు మైనంపల్లి భరోసా

**- మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాలకు పరామర్శ**






**నేరెడ్ మెట్,మల్కాజిగిరి, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
ఆపదలో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలనే మానవతా దృక్పథంతో ఆయన సోమవారం ఆకునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు.ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కరెడ్ల రాంరెడ్డి సతీమణి ప్రమీల ఇటీవల మృతి చెందడంతో మైనంపల్లి హనుమంతరావు వారి నివాసానికి వెళ్లారు. ప్రమీల కుమారుడు, కేఆర్ఆర్ ట్రస్ట్ నిర్వాహకుడు కరెడ్ల రాజేశ్వర్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రమీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. "కుటుంబంలో ఒకరిని కోల్పోవడం మాటల్లో చెప్పలేని విషాదం. ప్రమీల మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలకు కూడా తీరని లోటు. ఆప్యాయతతో అందరితో కలిసిమెలిసి ఉండే ఆమె జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయి. ఈ విషాద సమయంలో రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి. వారి కుటుంబానికి నా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయి" అని అన్నారు.అనంతరం మల్కాజిగిరి సర్కిల్ నేరెడ్‌మెట్‌కు చెందిన ఈనాడు విలేకరి మహేష్ తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మైనంపల్లి, ఆకునూరులోని మహేష్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహేష్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చి, తండ్రి మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కష్టకాలంలో వారికి తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, వారి బాధను పంచుకోవడం మానవతా విలువల్లో భాగమని మైనంపల్లి పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్, మత్స్యశాఖ మాజీ చైర్మన్ బోయిని రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు, మాజీ ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్, పల్లె కనకయ్య, పార్టీ నాయకులు కోయినేని నరసయ్య, మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్‌బాగ్ మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ ఎస్.ఆర్.ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.ఎన్.వి. సతీష్‌కుమార్, సత్యనారాయణ, బాబా, చుంకు శ్రీనివాస్, రాందాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**- ఉద్యోగ విరమణ పొందిన వారు**

వి. సుధాకర్ రెడ్డి(ఎస్ ఐ)
కె. రాయప్ప(ఎస్ ఐ) వి. రామరావు(ఎస్ ఐ)
ఎం. శ్రీనివాసరావు (ఏఎస్ఐ)
ఎం డి అబ్దుల్ రహెమాన్ (ఏఎస్ఐ)
ఎస్ కే అహ్మద్ (హెచ్ సి)
కె. సత్యం (హెచ్ సి)
బి. సుందర్ రావు(ఏఆర్ ఎస్ ఐ)
ఆర్ వెంకటేశ్వర్లు, (హోంగార్డ్ )

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాధ్, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు ఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘన సన్మానం





**ఖమ్మం, కొత్తగూడెం, ఆగష్టు 31, నేటి శుభోదయ :**
పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ముగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా 37 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన ఏఎస్ఐ పసునూరి నాగరాజు, ఏఎస్ఐ షేక్ మహబూబ్ అలీ, ఏఎస్ఐ చాచు వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందారు. వీరిని జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ పోలీసు సేవా అనుభవాలను పంచుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు.పదవీ విరమణ పొందిన అధికారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లోని సర్వే నంబర్ 352 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడుకుందాం.

- **కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి..సుమారు రూ 50 కోట్ల భూమికి ఎసరు పెట్టిన భూ కబ్జాదారులు. ప్రభుత్వ భూముల కబ్జాపై పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు.**




**రాజేంద్ర నగర్,ఆగస్టు 31, నేటి శుభోదయ :** సుమారు 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని పక్క భవనాలు నిర్మించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు.శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సర్వే నంబర్ 352లో ఉన్న ప్రభుత్వ భూములు ఏళ్ల తరబడి కొంతమంది అక్రమార్కుల చేతిలో చిక్కుకున్నాయి.ఈ విషయంలో చర్యలు తీసుకోవలసిన అధికారులు మొదట హడావుడి చేసి తర్వాత చతికిల పడిపోతున్నారు.సర్వేనెంబర్ 352లో సుమారు 5 ఎకరాల ప్రభుత్వభూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఈ ప్రాంతాన్ని పరిశీలించి ప్రభుత్వ భూమి లెక్కలు తేల్చాలని చక్రధర్ రెడ్డి గత సంవత్సరం అక్టోబర్ నెలలో,ఆగష్టు 31 వ తేదీన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అయితే కొందరు బడా రాజకీయ నాయకులు తమ పలుకుబడితో అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకున్నారు.ఫిర్యాదులు వచ్చిన ప్రతిసారి సంబంధిత అధికారులు కబ్జాదారుల వద్దకు వెళ్లడం,బెదిరించడం తర్వాత చేతులెత్తేయడం పరిపాటిగా మారిందన్నారు.సుమారు 50 కోట్లు విలువైన భూమి కబ్జా కోరల్లో చిక్కుకుంది.ఈ భూమి కబ్జాకు గురికావడంపట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె చక్రధర్ రెడ్డి కోరారు.సోమవారం స్థానిక ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా నోడల్ అధికారిని కలిసి అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవ్వడానికి తావు లేకుండా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు.ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆక్రమణదారుల మీద క్రిమినల్ కేసులకు వెనుకాడకూడదని అన్నారు.అదే విదంగా ప్రభుత్వ భూముల రక్షణ,వాటి వివరాలపై స్పష్టత ముఖ్యమని,ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- **ప్రతిరోజూ పాఠశాలకు హాజరై ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**





**శామీర్‌పేట్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రతిరోజూ పాఠశాలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫాంలు, షూలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భీమిడి జైపాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇర్రి జ్యోతి, శామీర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క సందీప్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు హాజరై విద్యార్థులకు యూనిఫాంలు, షూలను అందజేశారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఉపాధ్యాయుల సూచనలు పాటించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాప్కి శంకర్ గౌడ్, విలాసాగరం అశోక్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డప్పు సాయిబాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకల అంజనేయులు, సోగడి బాల్‌రాజు, కాంగ్రెస్ నాయకులు ఎస్. భిక్షపతి, కె. బాల్‌రామ్, ఎస్. శ్రీనివాస్, బి. వెంకటేశ్, ఆర్. శ్రీనివాస్, వి. బుచ్చిబాబు, ఎ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రైల్వే ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- **ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**







**నిజామాబాద్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** రాష్ట్రంలో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.రైల్వే లైన్ల విస్తరణ,డబ్లింగ్,ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా జిల్లాలలో చేపట్టాల్సి ఉన్న భూ సేకరణ ప్రక్రియ విషయమై సీ.ఎస్ సంజయ్ జాజు సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్,దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీ.ఎస్ ఆయా జిల్లాల వారీగా నిర్దేశిత రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలలో అనవసర జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.భూ సేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో,భూ యజమానులతో సంప్రదింపులు జరుపుతూ,నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి నిజామాబాద్ శివారులో బైపాస్ లైన్ కోసం భూసేకరణ ప్రక్రియ పురోగతిలో ఉందని కలెక్టర్ భవేష్ మిశ్రా సీ.ఎస్ దృష్టికి తెచ్చారు.నిజామాబాద్ మీదుగా కొనసాగే ముత్కేడ్ – మేడ్చల్ డబ్లింగ్ పనులకు కూడా భూసేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 12 దరఖాస్తులు స్వీకారణ - ఎంపీడీఓ శ్రీజ రెడ్డి



**మంథని, ఆగష్టు -31, నేటి శుభోదయ :** మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 12 దరఖాస్తు లు స్వీకరించినట్లుగా ఎంపీడీఓ కే. శ్రీజ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దానిలో 2 ఇందిరమ్మ ఇండ్లు, 8 రెవిన్యూ కు, 1 మున్సిపల్, 1 పంచాయతీ రాజ్ కు మొత్తం 12 దరఖాస్తు లు వచ్చినట్లు తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమం లో ఎంపీడీఓ, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిరీష మృతదేహానికి బీజేపీ నేతల నివాళులు.



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 31, నేటి శుభోదయ :** ములకలపల్లి మండలం చౌటిగూడెంకు చెందిన ఆదివాసీ యువతి, నర్సు ఊకే శిరీష భౌతికకాయానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.శిరీష మృతికి కారణమైన నిందితుడు శానాద్ ఉల్లాఖాన్‌తో పాటు ఘటనలో ఇతరుల పాత్రపైనా సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.కుటుంబాని కి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, అర్హత కలిగిన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న మహిళలకు భద్రత పెంచడంతో పాటు మహిళా ఉద్యోగుల వసతి గృహాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని కోరారు.శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. కుంజా ధర్మా, పోడియం బాలరాజు, కుంజా సంతోష్, తంబళ్ల రవి, స్వాతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలెక్చరర్ జంగం షీల స్రవంతికి డాక్టరేట్



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న జంగం షీల స్రవంతి (తండ్రి జెడ్.ఎస్. జయకర్, రిటైర్డ్ ఎంఈఓ, జెడ్. ఆశ, రిటైర్డ్ తహసీల్దార్), ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లిష్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలో ఆంగ్ల భాషను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో సామాజిక, భాషా ఆందోళన (Social and Language Anxiety among English Language Learners in Telangana Social Welfare Residential Degree Colleges) అనే అంశంపై ఆమె పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనను డా. జె. మాధవి పర్యవేక్షణలో చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌లను తీర్చిదిద్దడంలో జంగం షీల స్రవంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమె మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందడంతో పాటు, విదేశాల్లో కూడా ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకున్నారు. ఇలాంటి అంకితభావంతో విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్న అధ్యాపకురాలు పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందడం కళాశాల కుటుంబానికి ఎంతో సంతోషకరమైన విషయమని ప్రిన్సిపల్ డాక్టర్. యం.సునిత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఏ. సునీత,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షీలా స్రవంతి సంపాదించిన పరిశోధనా నైపుణ్యం, అనుభవాన్ని ఇకముందు కూడా విద్యార్థినుల అభ్యసనలో మరింత సమర్థవంతంగా వినియోగించి, ఇంకెందరో విద్యార్థినులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె సాధించిన ఈ ఘనత కళాశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పార్టీ బలోపేతమే నా మొదటి ప్రాధాన్యత

- షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడుపల్లి పెంటారెడ్డి
- నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన
- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్



**షాబాద్, ఆగస్ట్ 31, నేటి శుభోదయ :** షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గూడుపల్లి పెంటారెడ్డి పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఎమ్మెస్ గార్డెన్ లో అత్యంత వైభవంగా జరిగినది ముఖ్యఅతిథిగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన బీమ్ భరత్ పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెంటారెడ్డికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. మండలంలో ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించనని, ప్రతి నాయకుడిని, కార్యకర్తను సమానంగా గౌరవిస్తూ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాదులు వేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్, గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి, తమ్మలి రవీందర్ తో పాటు పలువురు మాజీ, ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువజన నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్...**



**నిజామాబాద్, ఆగస్ట్ 31, నేటి శుభోదయ :** ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సీఎంఆర్ఎఫ్ నిధులను కేవలం 20 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని,వీటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆరోగ్య సమస్యలు ఉన్న పేదలు తమ కార్యాలయంలో సంప్రదిస్తే ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తామన్నారు.ఉత్తమ చికిత్స అందేలా చూస్తామన్నారు.అలాగే హైదరాబాదులోని బీబీనగర్ లో గల ఏయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు ఉన్నాయని గుర్తు చేశారు.అలాగే నిమ్స్ లో చికిత్స పొందే వారికి తన ద్వారా ఎల్ఓసి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించారన్నారు.వారి సేవలను కూడా వినియోగించాలన్నారు.కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ లు మఠం పవన్,రాజేందర్,విజయ మల్లేష్ యాదవ్,కల్పే అర్చనా చిరంజీవి,సీనియర్ నాయకులు ఇప్పకాయల కిషోర్,మాస్టర్ శంకర్,స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం

**- వైద్యాధికారి డాక్టర్ ఫాతిమా**

- షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు ఉచిత హెచ్‌పివి టీకాలు




**షాబాద్ ఆగస్ట్ 31, నేటి శుభోదయ :** షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫాతిమా నేతృత్వంలో 15 సంవత్సరాల వయస్సు దాటిన విద్యార్థినులకు ప్రాణాంతక క్యాన్సర్ సోకకుండా ముందస్తు రక్షణగా ఉచిత హెచ్‌పీవి టీకా పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఈ హెచ్‌పివి టీకాను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు సరైన సమయంలో ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సెర్వికల్ క్యాన్సర్ వంటి మహమ్మారులను ముందస్తుగానే సమర్థవంతంగా అరికట్టవచ్చని స్పష్టం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి టీకా తీసుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై సమరభేరి

**- సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు మేడ్చల్ నియోజకవర్గంలో నిరసనలు.. కార్యాచరణపై మల్లారెడ్డి సమీక్ష**






**మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్టు 31, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లోకి వెళ్లి ఎండగట్టేందుకు బీఆర్ఎస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం సన్నద్ధమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విఫల పాలనగా అభివర్ణిస్తూ సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.బోయిన్‌పల్లిలోని తన నివాసంలో సోమవారం జరిగిన సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలు, వాటి నిర్వహణ, నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పనితీరు తదితర అంశాలను నిరసన కార్యక్రమాల్లో ప్రధానంగా ప్రస్తావించాలని నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.రాజకీయంగా ప్రాధాన్యంమేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బలమైన రాజకీయ పునాది ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వరుస నిరసనలకు పార్టీ సిద్ధమవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. వెయ్యి రోజుల పాలనను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వంపై ప్రజల్లో చర్చకు దారితీసేలా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.సమీక్ష సమావేశంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొని, నిరసన కార్యక్రమాల నిర్వహణపై తమ సూచనలు, కార్యాచరణను ఎమ్మెల్యే మల్లారెడ్డికి వివరించారు.

## 15 మంది పోలీస్ అధికారులకు ప్రతిభ పురష్కారాలు

**- పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 2026 జూన్ 2 పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. ఉత్తమ సేవ పతకాలు సాధించిన ముగ్గురిలో అడిషనల్ డీసీపీ బి.రామానుజం, హెడ్ కానిస్టేబుళ్లు వి.బిక్షపతి, కె సూర్యప్రకాష్ రెడ్డి వున్నారు. వారితో పాటు సేవ పతకాలు సాధించిన (12) మందికి సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 15 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్పూర్తితో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.

**- ఉత్తమ సేవ పతకం**

అడిషనల్ డీసీపీ బి.రామానుజం, వి.బిక్షపతి ARHC
కె సూర్యప్రకాష్ రెడ్డి HC

**- సేవ పతకం సాధించిన పోలీస్ అధికారులు**

కె.నాగేంద్రరావు ఎస్ఐ, ఎన్.రామిరెడ్డి ASI , బి. సుందర్ రావు ASI, Md.హలీమ్ ARSI, జి.భాస్కర్ రావు ARSI
ఎం.వెంకటేశ్వర్లు HC, టి.హరిచరణ్ సింగ్ HC, Sk.మదార్ సాహెబ్ HC, ఐ.ప్రభాకరరావు HC, Ch.రామారావు HC
జె.కృష్ణ PC, డి.సుశీల్ కుమార్ PC.

# మంగళగూడలో ఉచిత పశువైద్య శిబిరం

**- పాడి రైతులకు అండగా నిలిచిన పశువైద్య సిబ్బంది**



**కేశంపేట, ఆగస్టు 31, నేటి శుభోదయ :** కేశంపేట మండలంలోని మంగళగూడ గ్రామంలో పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సోమవారం ఉచిత పశువైద్య శిబిరం, దూడల ర్యాలీ నిర్వహించారు. కొత్తపేట పశువైద్యాధికారి డాక్టర్ ఎం. సబితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామంలోని పాడి రైతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.శిబిరంలో సంతానోత్పత్తి సమస్యలతో బాధపడుతున్న పశువులను పరీక్షించి, చూడి నిలవని, ఎదకు రాని పశువులకు ఎదకు వచ్చే విధంగా అవసరమైన చికిత్సలు అందించారు. అలాగే గ్రామంలోని దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాడి రైతులకు మెరుగైన పశుపోషణపై సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొట్టం నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాధాకృష్ణ హాజరయ్యారు. పశువైద్య సిబ్బంది సిహెచ్. సామయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్, గోపాలమిత్రులు డి. రమేష్, జి. సంతోష్‌కుమార్, కె. రాజు, కె. బుచ్చిలింగం పాల్గొన్నారు.అదేవిధంగా పాడి రైతులు కె. విజేందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వై. బాలయ్య, సుక్క యాదయ్య, సుక్క వెంకటేష్ తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## జాతీయ స్థాయిలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాకు గుర్తింపు

- **వయోజనుల అక్షరాస్యత కార్యక్రమాలపై కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రశంసలు**





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** వయోజనుల అక్షరాస్యతను పెంపొందించేందుకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. జిల్లాలో అమలు చేస్తున్న నవ భారత సాక్షరతా కార్యక్రమం కింద చేపట్టిన చర్యలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రశంసించడంతో పాటు, వాటి వివరాలను కోరడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలతో రూపొందించిన వ్యాసాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు పంపగా, సోమవారం ఆ వివరాలను మంత్రిత్వ శాఖ తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలో ప్రచురించింది. దీంతో జిల్లాలో అమలు చేస్తున్న వయోజనుల అక్షరాస్యత కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించినట్లయింది.అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మార్గదర్శకత్వం, ఆదేశాలతో జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని మున్సిపల్ సర్కిళ్లలో వనరుల వ్యక్తులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. అక్షరాస్యత లేని వారిని గుర్తించి, వారికి నవ భారత సాక్షరతా కార్యక్రమం, తెలంగాణ సార్వత్రిక పాఠశాల విద్యా సంఘం కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించారు.అలాగే స్వచ్ఛంద ఉపాధ్యాయులు, అభ్యాసకులను పెద్ద సంఖ్యలో నమోదు చేసి, అక్షరాస్యత కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేశారు. ఈ సమష్టి కృషి ఫలితంగా జిల్లాలో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు.రాష్ట్రంలోనే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాను వంద శాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తామని వయోజన విద్యాశాఖ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపసంచాలకురాలు కె. అనిత తెలిపారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు తమ బృందానికి మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, అక్షరాస్యత లేని ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## వృద్ధురాలు భూమి కోసం 25 రోజులుగా దీక్ష!

- **25వ రోజుకు చేరిన వృద్ధురాలు అయిల్ బొజ్జమ్మ దీక్ష**
- **అక్రమ పట్టా రద్దు చేసి.. భూమిని తిరిగి ఇవ్వాలని డిమాండ్**



**తలకొండపల్లి, ఆగస్టు 31, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆయిల్ బొజ్జమ్మ తన భూమి కోసం చేపట్టిన దీక్ష 25వ రోజుకు చేరుకుంది. బొజ్జమ్మకు మద్దతుగా గ్రామస్తులు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.'భూమి మాదే.. న్యాయం చేయాలి'తన వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా శేఖర్ గౌడ్, రవి గౌడ్‌లకు సాగు నిమిత్తం భూమిని అప్పగించామని బొజ్జమ్మ తెలిపారు.అయితే కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని భూమిని తిరిగి ఇప్పించాలని,బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని కోరారు.అక్రమ పట్టా రద్దు చేయాలని 25వ రోజు దీక్షకు మద్దతుగా యువజన సంఘాల నాయకులు,గ్రామస్తులు,యువకులు శనివారం బుజ్జమ్మకు మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఉన్నతాధికారులు విచారణ చేయాలి,భూ వ్యవహారంపై రెవెన్యూ,పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు."న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అంటూ గ్రామస్తులు ముక్తకంఠంతో నినదించారు.ఈ కార్యక్రమంలో బొమ్మ శంకరయ్య తిరుపతి గౌడ్,శ్రీను,వెంకటయ్య, సూర్య ఆర్ట్స్ జంగయ్య, దేవేంద ర్, యాద గిరి, న ర సింహ , శ్రీను, ర వి, కొత్త పేట చెన్నయ్య,ఆంజనేయులు,మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి జన్మదిన వేడుకలు

### - సిరికొండలో నియోజకవర్గ స్థాయిలో మెగా రక్తదాన శిబిరం





**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 31, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు దినేష్ కులాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని సిరికొండ మండల బీజేపీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ రక్తదానం అత్యంత పవిత్రమైన మహాదానం. మనం దానం చేసే రక్తం ప్రమాదాలకు గురైన వారికి, అత్యవసర చికిత్స పొందుతున్న రోగులకు మరియు శస్త్రచికిత్సలు అవసరమైన వారికి పునర్జన్మను ఇస్తుంది. ఒక్క యూనిట్ రక్తం అనేక ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఆరోగ్యవంతుడైన పౌరుడు ఈ సామాజిక బాధ్యతను స్వీకరించాలి" అని పిలుపునిచ్చారు.దినేష్ కులాచారి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న సమర్థవంతమైన నాయకుడని కొనియాడారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలపరచడంతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆయన జన్మదినాన్ని ఇలా రక్తదాన శిబిరం ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకుని యువత, పార్టీ శ్రేణులు మరిన్ని సామాజిక కార్యక్రమాల్లో పాలొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్,సిరికొండ మండల బిజెపి అధ్యక్షులు గుర్రం సంజీవ్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామ అధ్యక్షుడు బాబు రావు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



**మల్కాజ్‌గిరి, ఆగస్టు 31, నేటి శుభోదయ :** మల్కాజ్‌గిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన కర్ల గంగమ్మ (78) ఈ నెల 19న సాయంత్రం 4 గంటల సమయంలో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అనంతరం తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువులు, తెలిసిన ప్రదేశాల్లో గాలించినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో గంగమ్మ కుమారుడు మల్కాజ్‌గిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గంగమ్మ ఎత్తు సుమారు ఐదు అడుగులు, గుండ్రని ముఖం, తెల్లటి చర్మం, తెల్లటి జుట్టు కలిగి ఉంటారు. అదృశ్యమైన సమయంలో లేత గులాబీ రంగు చీర ధరించి ఉన్నారు. ఆమెకు తెలుగు, హిందీ, మరాఠీ భాషలు మాట్లాడటం వచ్చు. ఆచూకీ తెలిసిన వారు మల్కాజ్‌గిరి పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## అటవీ భూమి ఆక్రమణకు యత్నం : వ్యక్తిపై కేసు నమోదు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 31, నేటి శుభోదయ :** అటవీ భూమిని అక్రమంగా దున్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, మేజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేసినట్లు సిరికొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ ఆర్ ఓ ) కె . నర్సింగరావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తాటిపల్లి గ్రామ నివాసి బుక్య మోహన్ తండ్రి: సూర్య అనే వ్యక్తి తాటిపల్లి బీట్ పరిధిలోని కంపార్ట్‌మెంట్–54 అటవీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడి 0.36 హెక్టార్ల భూమిని దున్ని ఆక్రమించడానికి ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అతనిపై ఎన్‌క్రోచ్‌మెంట్ (ఆక్రమణ) కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని స్థానిక తహసిల్దార్ / ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట బైండోవర్ చేయడంతో పాటు కోర్టులో కూడా కేసు నమోదు చేసినట్లు రేంజ్ అధికారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ కె . నర్సింగరావు మాట్లాడుతూ... "ప్రస్తుతం ప్రభుత్వం అటవీ భూములపై ఎలాంటి కొత్త హక్కులను కల్పించడం లేదు. కాబట్టి ఎవరూ దురాశతో అటవీ భూముల దురాక్రమణకు పాల్పడవద్దు. ఒకవేళ ఎవరైనా అటవీ భూములను ఆక్రమించినా లేదా చెట్లను అక్రమంగా నరికినా 'అటవీ చట్టం 1967' మరియు 'వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972' ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

## కవిత కు బహుమతి



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :** కవిత డిగ్రీ కళాశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి ఈనెల 16న. స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన వ్యాసరచన, ఎల్యుకేషన్ జిల్లా స్థాయి పోటీలలో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థిని వేల్పుల. లక్ష్మీ శ్రీజ (3rd. BA HEP) ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆ విద్యార్థిని, కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ సత్కరించి అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిహెచ్. రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పారుపల్లి. రోజా రాణి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జి పవన్ కుమార్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సిహెచ్. రాజేష్ , ఎస్ కే జానీ మియా, అధ్యాపకులు , విద్యార్థులను అభినందించారు.

## ఖానాపూర్ లో నానో ఎరువుల వినియోగంపై మెథడ్ డెమోన్ ట్రేషన్ పద్ధతి ప్రదర్శన

- * వ్యవసాయ అధికారిణి డాక్టర్ నవ్య



**మంథని, ఆగస్టు -31, నేటి శుభోదయ :**
మంథని మండలం, ఖానాపూర్ గ్రామంలో రైతులకు నానో ఎరువుల వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఖానాపూర్ గ్రామంలో మెథడ్ డెమోన్ ట్రేషన్ పద్ధతి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డా. నవ్య మాట్లాడుతూ నానో ఎరువులను సరైన మోతాదులో,పంట దశకు అనుగుణంగా వినియోగించడం ద్వారా మొక్కలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు.నానో ఎరువుల వినియోగంతో ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు,సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నానో ఎరువులను వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొని నానో ఎరువుల వినియోగ విధానం, పంటలకు కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.

## ముప్పైమూడేళ్ల ఉద్యోగ ప్రస్థానానికి ముగింపు



**ఖమ్మం, ఆగష్టు 31, నేటి శుభోదయ :**
సుదీర్ఘకాలు ఖమ్మంలో ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ డా.ఎ.వి. గిరిసింహా రావుకి ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు అధికారులు, కుటుంబసభ్యులు, అనుమాయులు హృదయాత్మకంగా ఘనంగా వీడ్కోలు పలికారు. 33 ఏళ్ల ఉద్యోగ విధినిర్వహణలో వైద్యంతో పాటు ఎన్నోసేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, వైద్య అవగాహనా కార్యక్రమాలు, 16 సార్లు మేడారం జాతర ఇంఛార్జ్ మెడికల్ క్యాంప్ ఇంచార్జ్ గా 30 సార్లు భద్రాచలం శ్రీరామనవమికి, 20 సార్లు ముక్కోటికి, రెండు గోదావరి పుష్కణాలకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు, వేములవాడ శివరాత్రి జాతరకు విశేష వైద్య సేవలందించి కార్మికుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న వేద్యాధికారికి పలువురు దుశ్శాలువలతో పూల దండలతో, సన్మాన పత్రాలతో గౌరవించారు . తమ ప్రసంగాలలో 'సేవలను కొనియాడారు. వైద్యుడు, కవి, రచయిత, సామాజిక వేత్త అయిన డా. గిరిసింహారావు మాట్లాడుతూ. కరీంనగర్ జన్మభూమి అయినా ఖమ్మం కర్మభూమి అని అవకాశమిచ్చిన అధికారులకు ఆదరించిన కార్మికోద్యోగులకు భావోద్వేగ భరితంగా కృతజ్ఞతలు తెలియజేశారు. చివరలో మేళతాళాలతో పుష్పాంజలులతో సాగనంపారు. ఈ కార్యక్రమంలో . పట్టణ ప్రముఖులు, వైద్యులు, రాజకీయనాయకులు, ఆర్టీసీ అధికారులు,సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సర్ ప్రకియలో ఇబ్బందులు

**ఖమ్మం, ఆగష్టు 31,నేటి శుభోదయ :**
సర్ ప్రక్రియలో ఓటర్లు నమోదు కాకపోవడానికి ప్రధాన కారణం తొలి దశలో కొందరు అన్యుమరేటర్లు బిఎల్వోలు ధ్రువీకరణ పత్రాలు తీసుకోకుండా కేవలం అప్లికేషన్ తీసుకోవడం వల్ల తప్పిదా లు దొరికినట్లు చెప్పవచ్చు. ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో మళ్లీ ఓటర్ల పేరు నమోదు చేసుకోవడం కోసం తిరిగి నోటీసులు ఇవ్వడం జరిగింది. సర్టిఫికెట్లు ధ్రువీకరణ పత్రా లు ప్రూఫ్ లు తీసుకున్నట్లయితే ఇన్ని వేల సంఖ్యలో ఓటర్లు ఉండేవారు కాదు. సార్ నోటీసులు అందుకున్న వారు తప్పులు సరిదిద్దుకొని ప్రూఫ్లిచ్చేందుకు భారీగా తరలివస్తున్నారు. ఈసారి పకడ్బందీగా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అప్లికేషన్స్ తీసుకుంటున్నారు. ఏది ఏమైనాపటికి రెండోసారి సార్ ప్రక్రియ కు విశేష స్పందన లభిస్తుందని చెప్పవచ్చు. అధికారులు వారికి ఇచ్చిన గడువులో టార్గెట్ ను పూర్తి చేసే అవకాశం మెండుగా కనబడుతుందని తెలుస్తుంది. ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేందుకు గాను ప్రతి వారికి కేటాయించిన ఎలక్షన్ బూతుల వద్ద రెండు మూడు కౌంటర్లను ఏర్పాటు చేసుకొని ఉదయం మొదలుకొని సాయంత్రం ఐదు గంటల వరకు ఐ ఆ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బట్టి ఇంకా ఎక్కువ సమయాన్ని కూడా కేటాయిస్తున్నారు.

## హైదరాబాద్‌లో దారుణ ఘటనలో 21 ఏళ్ల యువతి హత్యకు గురికాగా.అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి మీడియా వివరాలు అందించిన శంషాబాద్ డీసీపీ.



**రాజేంద్రనగర్, ఆగస్టు31, నేటి శుభోదయ :**
హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. 21 ఏళ్ల యువతి హత్యకు గురికాగా..అత్యాచారం కేసులో నిందితుడిని పహాడీషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు.శంషాబాద్ డిసిపి రాజేష్ కుమార్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.మెకానిక్‌గా పనిచేస్తున్న 34 ఏళ్ల మహ్మద్ సనావుల్లా ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు.హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.21 ఏళ్ల యువతి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది.ఆగస్టు 29న సాయంత్రం యువతి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో యువతికి సంబంధించిన వివరాలు, సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలను పరిశీలించారు.దర్యాప్తులో నిందితుడిగా గుర్తించిన మహ్మద్ సనావుల్లాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.డిసిపి రాజేష్ కుమార్ వివరణ ప్రకారం నిందితుడు యువతిపై లైంగిక దాడికి పాల్పడి, అనంతరం ఆమెను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఘటనకు సంబంధించి నిందితుడి వద్ద నుంచి ఒక శాంసంగ్ మొబైల్ ఫోన్, దుస్తులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం ఈ కేసులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.నిందితుడిపై మర్డర్-కమ్-రేప్ కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెలుగులోకి రావాల్సి ఉంది.

## హల్ద్వానీ "శుద్ధీకరణ"పై దళిత నేతల భగ్గు!

### - దళిత ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించం ఎస్సీ సెల్ కమిటీ హెచ్చరిక



**వరంగల్, ఆగస్టు31, నేటి శుభోదయ :**
ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభ అనంతరం "శుద్ధీకరణ" కార్యక్రమం నిర్వహించారనే ఆరోపణలపై టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్రం అశోక్, బందెల రాజభద్రయ్య, చేకూరి చిరంజీవి, గోవింద స్వేత తీవ్రంగా ఖండించారు. ఘటన నిజమని దర్యాప్తులో తేలితే, అది ఒక్క నాయకుడి అవమానం కాదని.. కోట్లాది దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్య అని మండిపడ్డారు.సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతకు ఫిర్యాదు చేసిన వారు.. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టి, నేరం నిర్ధారణ అయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం సహా వర్తించే చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."దళితుడు అడుగుపెడితే నేల అపవిత్రమవుతుందా? దళితుడి అడుగుతో నేల కాదు.. కుల వివక్షతో కూడిన ఆలోచనలే సమాజాన్ని అపవిత్రం చేస్తాయి" అని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలు నిజమని తేలితే అవి రాజ్యాంగ సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవానికి విరుద్ధం అని స్పష్టం చేశారు.హల్ద్వానీ ఘటనపై బీజేపీ–మోదీ నాయకత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. "దళితుల ఓట్లు కావాలి.. కానీ దళితుల గౌరవం అవసరం లేదా?" అంటూ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."శుద్ధీకరణ" కార్యక్రమంలో పాల్గొన్న వారిని గుర్తించి విచారించాలని, నిర్వాహకులు, ప్రోత్సహించినవారి పాత్రను కూడా దర్యాప్తులో తేల్చాలని కోరారు. రాజకీయ పలుకుబడి, పార్టీ అనుబంధం, పదవి, హోదా ఏదైనా చట్టానికి ఎవరూ అతీతులు కారని స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయానికి ప్రతీక అని వారు అన్నారు. "దళితుల ఆత్మగౌరవం విషయంలో రాజీ లేదు. దళితుడిని అవమానించే ప్రతి చర్యను ప్రశ్నిస్తాం. బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందే" అని తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆరూరి సాంబయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పెరుమండ్ల రామకృష్ణ, చిరంజీవి,మండల, జిల్లా ఎస్సీ సెల్ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జూలపల్లి అభివృద్ధికి భారీ నిధులు.. రూ.3.50 కోట్లతో రహదారుల నిర్మాణం!

- ఐదు ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు.. అధికారుల తీరుపై ఎమ్మెల్యే కసిరెడ్డి ఆగ్రహం
- సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్





**తలకొండపల్లి, ఆగస్టు 31, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.తలకొండపల్లి మండలం జూలపల్లిలో సోమవారం సర్పంచ్ కడారి శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.రూ.3.50 కోట్లతో బీటీ రోడ్డు చంద్రధన్ నుంచి జూలపల్లి వరకు మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.40 కోట్లు,చుక్కగుట్ట తండా నుంచి జూలపల్లి వరకు కిలోమీటరు మేర మట్టి రహదారిని బీటీ రోడ్డుగా మార్చేందుకు రూ.1.10 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.మొత్తం రూ.3.50 కోట్లతో చేపట్టనున్న పనులకు ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల విషయంలో తాను స్వయంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. గతంలోనూ జూలపల్లి గ్రామానికి రూ.25 లక్షలతో సీసీ రోడ్ల పనులు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు.పేదల సొంతింటి కల నెరవేరుస్తాం,జూలపల్లిలో నిర్మించిన ఐదు ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. సువర్ణ, శిరీష,పద్మ,రహిమాబేగం, సబితలకు చెందిన ఇళ్లకు కొబ్బరికాయలు కొట్టి గృహప్రవేశాలు నిర్వహించారు.పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కసిరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలో రెండు విడతల్లో కలిపి 5,608 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.విద్యకు పెద్దపీట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వెల్జాల్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.గత పాలకులపై విమర్శలుగత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని ఎమ్మెల్యే విమర్శించారు.ఖానాపూర్ శివారులోని ప్రభుత్వ భూమిని చెత్త డంపింగ్ యార్డు, ఇతర అవసరాలకు వినియోగించేందుకు గతంలో ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. అప్పట్లో ఎమ్మెల్సీగా తాను జోక్యం చేసుకుని వాటిని అడ్డుకున్నానని తెలిపారు.అధికారులపై ఎమ్మెల్యే ఫైర్ జూలపల్లిలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధిత శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై కసిరెడ్డి నారాయణరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సంబంధించిన కార్యక్రమాల్లో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు సర్పంచ్ కడారి శేఖర్‌యాదవ్,ఉప సర్పంచ్‌లు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి,రమాదేవి,ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి,పంచాయత ీరాజ శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ పరమేష్, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీశైలం గౌడ్,నాయకులు,రాఘవేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి,అంబాజీ,అజీజ్,జుట్టు తిరుపతి,శ్రీరాములు,మహేష్,సంజీవ,జగదీష్,శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సభ్యులు, జగదీష్ గౌడ్,లస్కర్,అల్లాజిగౌడ్,సుమిత్ర,శోభ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య,యువకులు ,మహిళలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌదరిగూడ గ్రామంలో పాముల భయం..పట్టించుకోని అధికారులు



**రాజేంద్రనగర్,ఆగస్టు31, నేటి శుభోదయ :** శంషాబాద్ మండలంపరిధిలోని చౌదరిగూడ గ్రామంలో పాముల భయం ప్రజలను వెంటాడుతోంది.గ్రామంలోని పిరంగినాల ప్రాంతంలో చెట్లు,పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో పాములు జనావాసాల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే పాములు గ్రామంలోకి రావడం ఇది ఐదవ సారి కావడంతో గ్రామస్తుల్లో భయాందోళన మరింత పెరిగింది.గ్రామంలోని పినంగినాల ప్రాంతంలో చెట్లు, పొదలు దట్టంగా పెరిగిపోయాయి.దీంతో ఈ ప్రాంతం పాములకు ఆవాసంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.రాత్రి సమయాల్లో ఇళ్ల పరిసరాల్లోకి పాములు వస్తుండటంతో ప్రజలు భయంతో బయటకు రావడానికి కూడా జంకుతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు ఉన్న కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి.ఇప్పటికే పాములు గ్రామంలోకి రావడం ఐదవ సారి అని స్థానికులు చెబుతున్నారు.ప్రతిసారి పాములను గుర్తించి తొలగిస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం లభించడం లేదని వాపోతున్నారు.స్థానికుల డిమాండ్..పెరిగిపోయిన చెట్లు, పొదలను వెంటనే తొలగించాలని..గ్రామంలోని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని..పాములు జనావాసాల్లోకి రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇప్పటికే ఐదుసార్లు పాములు గ్రామంలోకి వచ్చిన నేపథ్యంలో..అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి చెట్లు,పొదలను తొలగించి, గ్రామస్తుల భయాన్ని పోగొట్టాలని స్థానికులు కోరుతున్నారు.ప్రమాదకరంగా కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ మూలమలుపులో ఏర్పాటు చేసిన కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది.ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి తీగలు,చెట్లు పెరిగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మూలమలుపు కావడంతో వాహనదారులకు ట్రాన్స్‌ఫార్మర్ సరిగ్గా కనిపించకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.మరోవైపు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చి తీగల కారణంగా విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి తీగలను తొలగించి,ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ

- **మార్పు కోసం సిపిఐ పోరుబాట ఢిల్లీ ధర్నాకు దిండి మండల సిపిఐ నాయకుల ప్రయాణం**



**డిండి (గుండ్లపల్లి), ఆగస్టు 31, నేటి శుభోదయ :** సీపీఐ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న 'బద్లావ్ జరూరీ హై' ధర్నాకు డిండి మండలం నుంచి పార్టీ నాయకులు తరలివెళ్లారు.దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కనకచారి, నర్సింహ, శైలేష్, మొహిద్దీన్, నవీన్ తదితరులు ఢిల్లీకి బయలుదేరారు.

## నిలువ నీడలేని గిరిజన మహిళ.. పాకలోనే జీవనం

### - అధికారులను వేడుకున్నా పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన

**వికారాబాద్ ఆగస్టు 31, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: కడు పేదరికంలో ఉన్న గిరిజన కుటుంబాలకు నిలువ నీడ కూడా కరువవుతోంది. తండాల్లో కనీస వసతులు లేక పేద కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇల్లు లేక ముగ్గురు పిల్లలతో కలిసి పాకలోనే జీవనం సాగిస్తున్న గిరిజన మహిళ దీనస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.కుల్కచర్ల మండల పరిధిలోని లాల్‌సింగ్ తండా గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన గుడి రక్క తండాకు చెందిన పాతిల్య బుజ్జమ్మ భర్త లేకుండా ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ సంతానంతో కలిసి పాకలో జీవనం సాగిస్తోంది. ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడం, పిల్లలను చదివించడం, వారి బాగోగులు చూడటం ఆమెకు భారంగా మారింది.తనకు సొంత ఇల్లు లేకపోవడంతో పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులను ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదని బుజ్జమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. వర్షం, ఎండ నుంచి రక్షణ పొందేందుకు కూడా సరైన వసతి లేక పిల్లలతో కలిసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపింది. ప్రతిసారి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా తన కుటుంబ పరిస్థితిని పట్టించుకునే వారు లేకపోవడంతో అరణ్య రోదనగా మారిందని వాపోయింది.కడు పేదరికంలో ఉన్న తన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు తగిన సంక్షేమ పథకాలు అందించాలని బుజ్జమ్మ వేడుకుంటోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కుటుంబ దుస్థితిని పరిశీలించి, మానవతా దృక్పథంతో తక్షణ సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.



## రాజు కుటుంబానికి సాయం

### -రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ నీరజ శ్రీనివాస్



**వరంగల్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మానగాని రాజు (పెప్సీ) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం నీరుకుళ్ల గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మానగాని రాజు కుటుంబాన్ని పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి చేయూతనందించడం, మానవతా దృక్పథంతో అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో మానగాని రాజు అందించిన సేవలను, ఉద్యమ స్ఫూర్తిని ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్షం బలరాం, వార్డు సభ్యురాలు కావటి కల్పన రాజ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ మానగాని సాంబమూర్తి, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కటాఫ్ డేట్ తీసేసి అర్హులైన బీడీ కార్మికులందరికీ చేయూత పెన్షన్ ఇవ్వాలి





**నిజామాబాద్ , ఆగస్టు 31, నేటి శుభోదయ :** ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కటాఫ్ డేట్ తీసేసి అర్హులైన బీడీ కార్మికులందరికీ చేయూత పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలోని మార్క్ ఫేడ్ గ్రౌండ్ నుండి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రంను డిఆర్‌ఓ సాయన్నకు అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్,తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రమేష్ లు మాట్లాడుతు....రాష్ట్రంలో ఏడు లక్షల 50 వేల మంది బీడీ కార్మికులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1,50,000 మంది బీడీ కార్మికులు ఉన్నారని.చాలీచాలని కూలితో దినదిన గండముగా దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు.వ్యవసాయ రంగం తర్వాత బీడీ పరిశ్రమని రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమగా ఉన్నదన్నారు.పాలకవర్గాలు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు మాత్రమే హామీ ఇచ్చి వారి ఓట్లు దుబ్బుకొని వీరికి ఎగనాగం పెడుతున్నారన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కలుస్తూ అనేక హక్కులను కాలరాచారన్నారు.మోడీ కార్మిక వర్గ వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు.యాజమాన్యం బీడీ కార్మికులకు అనేక చట్టాలను నిరాహాటంగా ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీడీ కార్మికులకు అందరికీ పెన్షన్ జీవనపుతిస్తామని హామీ ఇచ్చి తర్వాత కట్ ఆఫ్ డేటు అనేది పెట్టి బీడీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.దీనివల్ల జీవనభృతికి నోచుకోకుండా ఉన్నారన్నారు.ఎన్నికల ముందు తమరు ఇత్తి కేసీఆర్ విధానాలను తప్పుపడుతూ మీరు అధికారంలోకి రాగానే బీడీ కార్మికులకు 28-02-2014 విధించడం వల్ల వేలాది మంది బీడీ కార్మికుల నోట్లు మన్నుగొట్టినట్లయితే పెన్షన్ రాకుండా అనరులుగా గుర్తించబడ్డారన్నరని మీరు అధికారంలోకి రాగానే కటాఫ్ డేట్ తీసేసి అర్హులైన ప్రతి బీడీ కార్మికురాలికి చేయూత పెన్షన్ ద్వారా పెన్షన్ అందజేస్తానని పాతవారికి 4016 ఇస్తానని హామీ ఇంచి విస్మరించడం సోషనీయం అన్నారు.ప్రస్తుతం మృతులతో పాటు దివ్యాంగులు తదితరులకు పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చి బీడీ కార్మికులకు ఇవ్వకపోవడం బీడీ కార్మికులకు పుట్టగొట్టటమేనన్నారు.నమో రామచంద్ర అంటూ బతుకుతున్న బీడీ కార్మికులకు తక్షణమే చేయుత పెన్షన్ ద్వారా ప్రతి ఒక్క కార్మికురాలికి ఇవ్వాల్సిన అవసరం ఉందని అవార్డు డిమాండ్ చేశారు.నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఇటు సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారని మీరు ఆపేసిన అర్థం చేసుకొని తక్షణమే వీరికి పెన్షన్ చేశారు. లేకపోతే వేరే కార్మికులతోని పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు చేపట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని వారు హేచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించి మాట్లాగా, ఏఐపికెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి రామకృష్ణ, ఏఐయుకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి దేవారం, తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజేశ్వర్ వి సత్తేమ్మ లు, ప్రసంగించ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్, సహాయ కార్యదర్శి ఎస్ కిశోర్, కోశాధికారి జీ అరవింద్, మండల నాయకులు ఎస్ కె సాధుల్లా, ఏఐయుకెఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ సురేష్, ప్రధానకార్యదర్శి బి బాబన్న, ఆర్మూర్ డివిజన్ ప్రధానకార్యదర్శి ఆర్ దామోదర్, కోశాధికారి ఇ రమేష్, ఏపికెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్, కార్మికులు జీ పద్మ, వి రాధా, పీడీస్ యు జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమే.



**ఏన్కూర్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** పంచాయతీరాజ్ శాఖలో 32 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలందించిన ఏఈ శ్రీ సూర్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా ఏన్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో సూర్యనారాయణ చేసిన కృషిని పలువురు కొనియాడారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమయపాలన, సహచరులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ 32 ఏళ్ల పాటు సేవలందించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

## - ప్రజావాణిలో 110 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్







**వికారాబాద్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** వికారాబాద్: ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఆర్ఓ వెంకటాచారితో కలిసి సోమవారం స్వీకరించారు. తమ సమస్యలను అధికారులకు వివరించిన ప్రజలు, పరిష్కారం కోసం వినతిపత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో మొత్తం 110 ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించాలని, సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సేవలు అర్హులైన వారికి సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వర్ణలత, జడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ యువత హరిత స్ఫూర్తి

## -పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటి సమాజానికి ఆదర్శం



**వరంగల్, ఆగస్టు 31, నేటి శుభోదయ :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై ముదిరాజ్ యువత స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలికారు. పచ్చదనం–పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ యువత ముందుకు రావడం ద్వారా సామాజిక బాధ్యతకు, పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు, ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెట్లు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.ముదిరాజ్ యువత చేపట్టిన ఈ హరిత కార్యక్రమాన్ని నీరుకుళ్ల గ్రామ ప్రజలు అభినందించారు. యువతలో పర్యావరణ స్పృహను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మానగాని శంకర్, మానగాని ప్రశాంత్, మానగాని నాగరాజు, పిట్టల రాజ్‌కుమార్, కావటి నాగరాజు, ఉడత శశికుమార్, పిట్టల రాంరాజ్, మానగాని మల్లికార్జున్, మానగాని జనార్దన్, జిర్ర శ్రీకాంత్, ఉడుత మాధవ్, దుండి చిరంజీవి, పిట్టల సూరయ్య, అన్నవేణి విజేందర్, తక్కళ్లపల్లి చిరంజీవి, దారబోయిన రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జన్యురం కాలనీ వాసుల ఆవేదన

- ఇందిరమ్మ ఇళ్లు వద్దు... మాకున్న ఇళ్లనే బాగు చేసి ఇవ్వండి

: బండ్లగూడ రాజేంద్రనగర్ సర్కిల్బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ళ నాగరాజ్



**రాజేంద్ర నగర్,ఆగస్టు 31, నేటి శుభోదయ** గతంలో ప్రభుత్వం మాకు కేటాయించిన జన్యురం కాలనీలోని ఇళ్లు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని బండ్లగూడ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ళ నాగరాజ్ తెలిపారు.గోడలుపైకప్పులు దెబ్బతిని,కనీస వసతులు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన సూచించారు.మాకు కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు అవసరం లేదు.మేము ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న మా ఇళ్లనే ప్రభుత్వం మరమ్మతులు చేసి,అన్ని మౌలిక వసతులు కల్పించి నివాసయోగ్యంగా చేయాలి అనేదే మా ప్రధాన డిమాండ్ చేస్తున్నారని బండ్లగూడ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ళ నాగరాజ్ తెలిపారు.కొంత మంది కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన సూచించారు,ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని చెబుతున్నారని ఆయన హెచ్చరించారు.మరికొందరు ఇదే స్థలంలో కొత్త భవనాలు నిర్మిస్తామని చెబుతున్నారు. కానీ మీకు మాత్రం ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వడం లేదు.ప్రభుత్వం నుంచి లిఖితపూర్వకమైన హామీ వచ్చే వరకు మీరు మీ ఇళ్లను ఖాళీ చేయవాదని కాలనీ వాసులకు సూచించారు. అంతేకాకుండా కలెక్టర్ స్వయంగా జన్యురం కాలనీకి వచ్చి,కాలనీ వాసుల సమస్యలను పరిశీలించి,ఇళ్లను ఖాళీ చేయాల్సిన అవసరం లేదని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు,పునర్నిర్మాణంపై స్పష్టమైన హామీ ఇస్తేనే తదుపరి చర్యల గురించి ఆలోచిస్తాం అని ఆయన తెలిపారు,మీ ఇళ్లను ఖాళీ చేయించి మిమ్ములను రోడ్డుపైకి నెట్టకుండా,ఇదే స్థలంలో ఇళ్లను అభివృద్ధి చేసి,మాకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని బండ్లగూడ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ళ నాగరాజ్ డిమాండ్ చేశారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

- వెల్జాల్‌లో లక్ష్మీ వెంకటేశ్వర నిలయం ప్రారంభం





**నేటితలకొండపల్లి, ఆగస్టు 31, నేటి శుభోదయ** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ లక్ష్మమ్మ–వెంకటయ్య గౌడ్ నూతనంగా నిర్మించిన 'లక్ష్మీ వెంకటేశ్వర నిలయం' గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమం, వ్రత కార్యక్రమాల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి –విజయ్‌కుమార్, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజేబుర్ రహమాన్ పాల్గొన్నారు.నూతన గృహప్రవేశానికి హాజరైన నాయకులు గృహ యజమానులు ఆయిల్ లక్ష్మమ్మ, వెంకటయ్య గౌడ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొని నూతన దంపతులకు, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ రాజేష్ గౌడ్, కార్యదర్శి వాజిద్, వార్డు సభ్యులు శ్రీశైలం,సుభాన్,పెంటయ్య గౌడ్, కరోబార్ రవి, ఇస్మాయిల్, కుటుంబ సభ్యులు రాధిక,మల్లేష్, మానస,సుధాకర్,మనవరాళ్లు మనస్వి,అన్విక, నీహాన్వి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన వలస కూలికి 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి

- వలస కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



**మంథని, ఆగస్టు 31, నేటి శుభోదయ :** మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామం సమీపంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ కూలి చెరువులో పడి ప్రమాదశత్తు చోటు భయ్యన్ అనే వలస కార్మికుడు మృతి చెందడం జరిగింది. జార్ఖండ్ రాష్ట్రం నుండి కాంట్రాక్టర్ కార్మికులను తీసుకొచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. కాంట్రాక్టర్ తమ పనుల కోసం కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తున్నాడు. కాంట్రాక్టర్ బాధ్యత వహిస్తూ మృతుడి కుటుంబానికి 50 లక్షలు పరిహారం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వలస కార్మికుల చట్టన్ని మంథని నియోజకవర్గంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ అధికారులు పటిష్ఠంగా అమలు చేసి మృతుని కుటుంబానికి లేబర్ డిపార్ట్మెంట్ తరపున భీమా కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ , కెవిపిఏఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య లు కోరారు.

# నేటి శుభోదయ వార్తకు స్పందన

## ప్రజావాణికి హాజరైన అధికారులు

- ప్రజావాణి కి అధికారుల హాజరుతో ప్రజల్లో హర్షం





నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రజావాణికి అధికారులు డుమ్మా.. ప్రజల సమస్యలు పట్టించుకునేదెవరు?

**వికారాబాద్, ఆగస్టు 24 , నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సమయపాలనతో హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు సమయానికి హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం ప్రజావాణికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి తమ సమస్యలు, ఫిర్యాదులతో వచ్చిన ప్రజలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారుల కోసం చాలాసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజావాణికి అధికారులు ఎప్పుడు వస్తారని కార్యాలయ సిబ్బందిని ప్రశ్నించగా, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెంట్ నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడం ప్రజలను మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. ఎవరెవరు ఏ పనులపై బయటకు వెళ్లారనే వివరాలు తనకు తెలియవని సమాధానం ఇచ్చినట్లు ప్రజలు తెలిపారు.ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికే అధికారులు సమయానికి హాజరు కాకపోతే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాల్సిన ప్రజావాణికి ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందితోనే ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రజావాణి కార్యక్రమం అధికారుల గైర్హాజరుతో ప్రయోజనం లేకుండా పోతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సమయానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

epaper.netishubhodaya.com
25 Aug 2026 - Page 10

**వికారాబాద్ ఆగస్టు 31, నేటి శుభోదయ :** వికారాబాద్: గత సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆగస్టు 31, సోమవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి అధికారులు అందరూ హాజరు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండటంతో పాటు, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో నెలకొంది. ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు సక్రమంగా నిర్వహిస్తే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రజలకు న్యాయం త్వరగా అందుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గాంధీ, బసవతారకం ఆస్పత్రుల వద్దపేదలకు 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ అన్నప్రసాద వితరణ

- **ఐత అనూప్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా సేవర్**





**హైదరాబాద్; ఆగస్టు, 31, నేటి శుభోదయ :** గాంధీ, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రుల వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి రెండు చోట్ల సుమారు వెయ్యి మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. టీటీడీ దేవస్థానం మాజీ ఎల్ఏసీ మెంబర్, శ్రీమాన్ గ్రూప్ ఎండీ ఐత అనూప్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు.ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు.'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు

# ప్రారంభమైన దేవేంద్ర సామాజిక చైతన్య నాటకోత్సవాలు

- **ప్రేక్షకుల హృదయాలను తట్టి లేపిన అంబేద్కర్ నాటకందిశ ఖమ్మం కల్చరల్: ప్రారంభమైన దేవేంద్ర సామాజిక చైతన్య నాటకోత్సవాలు**
- **ప్రేక్షకుల హృదయాలను తట్టి లేపిన అంబేద్కర్ నాటకం**







**ఖమ్మం, ఆగస్టు 31, నేటి శుభోదయ :** ఖమ్మం భక్త రాందాస్ కళక్షేత్రంలో సోమవారం రాత్రి ప్రముఖ రచయిత నంది అవార్డు గ్రహీత దేవేంద్ర రచించిన సామాజిక చైతన్య నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు తమ్మినేని వీరభద్రం ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ గోపీనాథ్ ప్రముఖ సాహితీవేత్త జీవన్ లు ప్రారంభ సూచకంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమానికి ముందు దేవేంద్ర రచించిన అంబేద్కర్ గీతాలను కళాకారులు ఆలపించగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సిద్దోజి కార్యదర్శి ఎం జగ్గరాజు రచయిత దేవేంద్రలు ఈ అంబేద్కర్ నాటకం ప్రాధాన్యతను వివరిస్తూ నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను సరైన పద్ధతుల్లో అర్థం చేసుకోవడానికి ఈ అంబేద్కర్ నాటకం ఉపయోగపడుతుందని ఈ రోజు రేపు ఎల్లుండి జరగబోయే ఈ నాటకోత్సవాలను అన్ని వర్గాల ప్రజలు తిలకించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ నాటకం ప్రారంభంలో మా వెన్నంటి ఉంటూ మమ్మల్ని ముందుకు నడిపించిన ఘనత గౌరవ తమ్మినేని వీరభద్రం గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వివిధ సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు సాంస్కృతిక సంఘాలు సాహితీ సంఘాల నాయకులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జీవితం నేపథ్యంగా ఉన్నటువంటి ఈ ప్రదర్శన ఇప్పటికీ 835 ప్రదర్శనలు ప్రదర్శించి ఈ నాటకాన్ని తెలుగుతోపాటు హిందీ తమిళ కన్నడ భాషల్లోకి తర్జుమా చేసి కూడా ప్రదర్శనలు దేశవ్యాప్తంగా ప్రదర్శించడం జరిగిందని బహుళ ప్రాచుర్యంతో పాటు బహుళ ఆదరణను పొందుతున్నటువంటి నాటకం ఇదని దీన్ని ఆదరించిన ప్రజలందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు అనంతరం జరిగిన ప్రదర్శన ప్రేక్షకులను హృదయాలను తట్టి లేపుతూ ఉజ్జుక్తులను చేసిందిఖమ్మం భక్త రాందాస్ కళక్షేత్రంలో ప్రముఖ రచయిత నంది అవార్డు గ్రహీత దేవేంద్ర రచించిన మూడు రోజుల పాటు నిర్వహించే సామాజిక చైతన్య నాటకోత్సవాలు ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు తమ్మినేని వీరభద్రం ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ గోపీనాథ్ ప్రముఖ సాహితీవేత్త జీవన్ లు ప్రారంభ సూచకంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమానికి ముందు దేవేంద్ర రచించిన అంబేద్కర్ గీతాలను కళాకారులు ఆలపించగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సిద్దోజి కార్యదర్శి ఎం జగ్గరాజు రచయిత దేవేంద్రలు ఈ అంబేద్కర్ నాటకం ప్రాధాన్యతను వివరిస్తూ నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను సరైన పద్ధతుల్లో అర్థం చేసుకోవడానికి ఈ అంబేద్కర్ నాటకం ఉపయోగపడుతుందని ఈ రోజు రేపు ఎల్లుండి జరగబోయే ఈ నాటకోత్సవాలను అన్ని వర్గాల ప్రజలు తిలకించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ నాటకం ప్రారంభంలో మా వెన్నంటి ఉంటూ మమ్మల్ని ముందుకు నడిపించిన ఘనత గౌరవ తమ్మినేని వీరభద్రం గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వివిధ సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు సాంస్కృతిక సంఘాలు సాహితీ సంఘాల నాయకులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జీవితం నేపథ్యంగా ఉన్నటువంటి ఈ ప్రదర్శన ఇప్పటికీ 835 ప్రదర్శనలు ప్రదర్శించి ఈ నాటకాన్ని తెలుగుతోపాటు హిందీ తమిళ కన్నడ భాషల్లోకి తర్జుమా చేసి కూడా ప్రదర్శనలు దేశవ్యాప్తంగా ప్రదర్శించడం జరిగిందని బహుళ ప్రాచుర్యంతో పాటు బహుళ ఆదరణను పొందుతున్నటువంటి నాటకం ఇదని దీన్ని ఆదరించిన ప్రజలందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు అనంతరం జరిగిన ప్రదర్శన ప్రేక్షకులను హృదయాలను తట్టి లేపుతూ ఉజ్జుక్తులను చేసింది.

# రీ-సర్వే పకడ్బందీగా చేపట్టాలి.

## - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 31, నేటి శుభోదయ :** జిల్లాలో భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తహసీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్వో పద్మావతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగానే రీ-సర్వే చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టంపై అవగాహన పెంచుకుని నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. గ్రామసభల ద్వారా పట్టాదారులకు ముందుగా సమాచారం అందించి గ్రామ సరిహద్దులను నిర్ణయించాలని సూచించారు.గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ భూములను సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో గుర్తించాలన్నారు. సర్వే సమయంలో ఫీల్డ్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సర్వే, కో-రిలేషన్ స్టేట్‌మెంట్, నోటీసుల జారీ ప్రక్రియలను సమాంతరంగా చేపట్టి రైతులకు సకాలంలో నోటీసులు అందించాలని ఆదేశించారు. రీ-సర్వేపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, వారి సహకారంతో పనులను పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.భూభారతి దరఖాస్తుల్లో భూమి విస్తీర్ణం వివరాలను రికార్డులతో సరిపోల్చిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను వందశాతం పరిష్కరించేలా ఎంపీడీవోల సహకారంతో తహసీల్దార్లు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.Writingఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలిఎంపీడీవోల సమీక్షలో కలెక్టర్ అంకిత్కొత్తగూడెం: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, ప్రతి లబ్ధిదారుడి ఇల్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంకిత్ ఎంపీడీవోలను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లు, వివిధ కారణాలతో నిలిచిపోయినవి, స్లాబ్ దశలో ఆగిపోయిన నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణాల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. లబ్దిదారులకు అవసరమైన సహకారం అందించి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెకర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి , డీపీఓ అనూష, హౌసింగ్ పీడీ సవయ్‌రామ్, ఎంపీడీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు ముగింపు

- **భక్తిశ్రద్ధలతో ముగిసిన 355వ ఆరాధనోత్సవాలు**





**శామీర్‌పేట, ఆగస్టు 31, నేటి శుభోదయ :** శామీర్‌పేట మండలం తూంకుంట పరిధి లోని శ్రీ గాయత్రీ మహాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ రాఘవేంద్ర స్వామి 355వ ఆరాధన మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యజనోద్ధారక డాక్టర్ ఎస్.వి.ఎల్.ఎన్. మూర్తి ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆరాధన మహోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్తరాధనలో భాగంగా ఉదయం నిర్మాల్య విసర్జన, ఫలపంచామృత అభిషేకం, పాదపూజ, కనకాభిషేకం, తులసి అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.అనంతరం హస్తోదకం, పల్లకిసేవ, రథోత్సవం, అష్టావధానసేవ, కూష్మాండ బలి, మహా మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ మహోత్సవాల్లో శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రాఘవేంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ నిర్వాహకులను భక్తులు అభినందించారు.

# ఉపాధ్యాయుల సేవలు సమాజానికి చిరస్మరణీయం : మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

- పాపిరెడ్డిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం



**కేశంపేట, ఆగస్టు 31, నేటి శుభోదయ :** కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలంను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు సమాజానికి ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయుడిగా కోప్పునూరి శ్రీశైలం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఆయన సేవలు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని తెలిపారు.పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టే సందర్భమని అన్నారు. శ్రీశైలం భవిష్యత్ జీవితాన్ని ఆయురారోగ్యాలు, ఆనందాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశిరేఖ యాదయ్య, మహిళా అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ జన్మదిన వేడుకలకు హాజరైన

- చిన్నమారు గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్
- చిన్నమారు గ్రామ ఉపసర్పంచ్ పింజరి భాష
- గ్రామ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి
- గ్రామ సీనియర్ నాయకులు బొయ్య మద్దిలేటి



**వనపర్తి జిల్లా 31, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసి కేశిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తాజా ప్రజా ప్రతినిధుల, సమక్షంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభిమానుల కోలాహలం శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పలు గ్రామాలలో అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేశారు. వేడుకల ప్రాంగణం అభిమానులు, కార్యకర్తల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది. నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజల అభిమానం, ఆశీర్వాదాలతో మరింత ముందుకు సాగాలి కార్యకర్తలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమారు గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, గ్రామ ఉపసర్పంచ్ పింజరి భాష, గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, బోయ మద్దిలేటి, దాడి రాజు, బోయ శంకర్ నాయుడు, తీగలపల్లి వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, మద్దెల కృష్ణయ్య, బత్తుల బీచుపల్లి యాదవ్, పోగుల మద్దిలేటి, గొల్ల మోహన్, గొల్ల మహేష్, గొల్ల బాలరాజు, దాసరి రాఘవేంద్ర, గీరెడ్డి అమర్నాథ్ రెడ్డి, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ జన్మదిన వేడుకలు

- అంగరంగ వైభవంగా వేడుకలు.. శుభాకాంక్షల వెల్లువ
- ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి
- మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణ చిన్నారెడ్డి
- మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి







**వనపర్తి జిల్లా 31, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కేశిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తాజా ప్రజా ప్రతినిధుల, సమక్షంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభిమానుల కోలాహలం శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పలు గ్రామాలలో అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేశారు. వేడుకల ప్రాంగణం అభిమానులు, కార్యకర్తల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది. నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.“ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజల అభిమానం, ఆశీర్వాదాలతో మరింత ముందుకు సాగాలి. బీరం హర్షవర్ధన్ రెడ్డి గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.”ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బీరం హర్షవర్ధన్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆయన జన్మదిన వేడుకలు అభిమానులకు, కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 10వ వార్డులో రూ.50 లక్షలతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శ్రీకారం

- మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



**మంథని, ఆగష్టు -31, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా డీ ఎం ఎఫ్ టీ నిధులతో రూ.50 లక్షల వ్యయంతో నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను చిల్డ్రన్స్ పార్క్ నుంచి గొడుగు బంగ్లా వరకు మిగిలిన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ పెంటరి రాజు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంథని మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి మెరుగైన రవాణా, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తయితే 10వ వార్డు ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు తగ్గి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఎల్లెంకి వంశీధర్ , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో రవీంద్ర భారతి తరహా ఆడిటోరియం నిర్మిస్తాం: మధుయాష్కి గౌడ్.




**వనస్థలిపురం, ఆగస్టు 31, నేటి శుభోదయ :** ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతు బజార్ వద్ద పార్కులో 150 మంది విద్యార్థులతో నిర్వహించిన సంగీత నృత్యరూపకం కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. తమ సంగీతం, నృత్యంతో ప్రేక్షకులను అలరించిన చిన్నారులను మధుయాష్కి అభినందించారు.ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. రవీంద్ర భారతి తరహాలో వనస్థలిపురంలో రూ. 25 కోట్లతో ఆడిటోరియాన్ని నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలత తెలిపారని, త్వరలో నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, డివిజన్ల అధ్యక్షులు కొల్లూరు శ్రీనాథ్, గోపి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రమాకాంత్ గుప్తా, డివిజన్ మాజీ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, మకుటం సదాశివుడు, డీసీసీ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు స్వర్ణ మాధవి, దేరంగుల కృష్ణ, జిల్లా స్పోక్స్ పర్సన్ దాము మహేందర్ యాదవ్, కార్యదర్శులు రిజ్వాన్,నరేష్ గుప్తా, నాయకులు శశికాంత్, ఇర్ఫాన్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సూలాపాణి, వెంకటాచార్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 34 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్, ఆగస్ట్ 31, నేటి శుభోదయ :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# ఘనంగా నందమూరి సుహాసిని 45వ జన్మదినోత్సవ వేడుకలు

## - ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగింపు



**కుకట్‌పల్లి, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
కుకట్‌పల్లి నియోజకవర్గంలో రాజకీయ ఉత్సాహం, కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో, రమ్యా గ్రౌండ్స్ సమీపంలో స్పష్టంగా కనిపించింది. నందమూరి సుహాసిని 45వ జన్మదినోత్సవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో, కుకట్‌పల్లి తదుపరి అధ్యాయానికి దిశగా ప్రజా సేవ పట్ల తమ నిబద్ధతను పార్టీ కార్యకర్తలు ప్రతిజ్ఞలా నిలిపారు.తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై, సుహాసిని కుటుంబ వారసత్వాన్ని భావోద్వేగంగా స్మరించుకున్నారు. దివంగత నందమూరి హరికృష్ణ—రాజ్యసభ మాజీ సభ్యుడు—మరియు దివంగత ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు), ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వారి ఆశీస్సులు, విలువలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.వేడుకల వాతావరణం కేవలం జన్మదిన సంబరాలకే పరిమితం కాకుండా, ఐక్యత మరియు దృఢ సంకల్ప సందేశంగా మారింది. ప్రజల కోసం గౌరవం, ధైర్యం, అచంచలమైన సేవా నిబద్ధత అనే కుటుంబ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని హాజరైన వారు చెప్పారు. కేపీహెచ్‌బీ కాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందులో అట్లూరి దీపక్, చెరుకూరి రవి, సత్తార్, పద్మ చౌదరి, రామదేవి, ఉమాదేవి,
వసిరెడ్డి లక్ష్మీనారాయణ, కొల్లూరి శ్రీను, మధన్ మోహన్, సుబ్బారావు, కిషోర్ బాబు, చౌదరి, శాస్త్రి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సుహాసిని 45వ పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా, అది కేవలం ఒక మైలురాయి మాత్రమే కాదని స్పష్టమైంది. చాలా మందికి ఆమె జన్మదినం వ్యక్తిగత ఆనందంతో పాటు, కుకట్‌పల్లి, దాని ప్రజలకు మరింత మెరుగైన భవిష్యత్తు పట్ల రాజకీయ ఆశాజ్యోతిగా నిలిచిందని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# విద్య వ్యాపారీకరణను అరికట్టాలి

- ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి
- ఉన్నత విద్యావంతులలో 80% నిరుద్యోగం
- కార్పొరేట్ విద్యతో మానసిక వికలాంగులు
- డీఏటీఏ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**కరీంనగర్, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
విద్యను అంగడి సరుకుగా మార్చే విధానాలను స్వస్తి చెప్పి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డీఏటీఏ) డిమాండ్ చేసింది. కరీంనగర్ లోని తారక హోటల్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.డా.మహమ్మద్ మోహినుద్దీన్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది కానీ, నాణ్యమైన ఉచిత విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రైవేట్ విద్యా సంస్థలతోనే నాణ్యత దొరుకుతుందనే భ్రమలో, ప్రజలు విద్యా వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వల్ల ఉన్నత వర్గాలకే మేలు జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ప్రమాణాలు లేకపోవడం వల్ల ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో 75 శాతం మందికి నైపుణ్యాలు లేక ఉద్యోగాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 11 ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య కంటే, ఒక్క మల్లా రెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థలోనే అంతకు పైగా అనగా 75 వేల మందికి పైగా విద్యార్థులు ఉండటం ప్రభుత్వ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది సింగిల్ టీచర్ విద్యాసంస్థలు అరాకొరా సదుపాయాలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 92 వేల పాఠశాలలు మూసి వేయబడ్డాయి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ మొత్తం శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కళాశాలల యాజమాన్యాల గుప్పిట్లో ఉందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులు మానసిక వికలాంగులుగా మారుతున్నరన్నారు. ఉన్నత విద్య అనంతరం 80 శాతం మంది యువకులు నిరుద్యోగులుగా మిగులుతున్నారన్నారు. స్వీడన్, ఫిన్లాన్ లాంటి దేశాలలో మాదిరిగా విద్యా వ్యవస్థ మొత్తం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యాపారీకరణ విధానాలను నిలిపివేసి, అందరికీ సమగ్ర ఉచిత విద్యను అందించే బాధ్యత తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు జి.వెంకటదాసు, డాటా ప్రతినిధి వినాయక్ రెడ్డి, కవి షాయెబ్ ఉల్లా, జర్నలిస్ట్ ఓ.సాంబశివ రావు, పెరిక బిక్షపతి, డా.ఎం.ఎన్.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# సేవారత్న అవార్డు అందుకున్న బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్..

- శ్రీవాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ నిర్వాహకులు నాగేంద్ర యాదవ్, దివ్య లక్ష్మి ఆధ్వర్యంలో అవార్డ్ ల నిర్వహణ..




**శేరిలింగంపల్లి, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో గల శ్రీ త్యాగరాజ గాన సభ ప్రధాన హాలులో స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, వాద్య సంగీతం, నృత్య కళల అద్భుత వేదికగా బీసీ కులాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ కు సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో సేవారత్న అవార్డును కార్యక్రమ నిర్వాహకులైనా బి. నాగేంద్ర యాదవ్, కార్యక్రమ ఇన్‌ఛార్జ్ బి. దివ్యలక్ష్మి లు అందించారు. ఈ సందర్భంగా నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ బేరి రామచందర్ యాదవ్ వారి అమ్మా నాన్నలైన బేరి వెంకటమ్మ వెంకటయ్య మెమోరియల్ ట్రస్టు నామకరణ చేసి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. సమాజంలో తమ వంతుగా యువత మత్తు మార్గాన వెళ్తున్నారని యువతకు స్పోర్ట్స్ రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ విద్యా వైద్యం సామాజికంగా సేవలందిస్తున్న బేరి రామచందర్ యాదవ్ కి మా సంస్థ తరుపున సేవా రత్న అవార్డుతో సత్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇది మాకు చాలా గర్వకారణం అని అన్నారు. పేద విద్యార్థులకు విద్యా ఉద్యోగాలను విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, యువత స్పోర్ట్స్ రంగాల్లో రాణించాలని పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్ క్రికెట్ కిట్స్ వాలీబాల్ చెస్ ఆట వస్తువులన్నీ కూడా తమ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తూ ఉంటారని గుర్తు చేశారు. అనంతరం సేవరత్న అవార్డు గ్రహీత బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సాంస్కృతి సంస్థ తనకు అవార్డును అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. సంస్కృతి సంస్థ నిర్వహించిన ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమంలో అవార్డు అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోచబోయిన సురేష్ యాదవ్, యాదగిరి గుట్ట దేవస్థానం డైరెక్టర్ల బోర్డు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి వంటాల జంగైయ, ప్రజాపతి రాజకీయ నాయకుడు సామాజిక కార్యకర్త డాక్టర్ వీర భోగావసంత రాయలు, మునగోడ్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారమోని శ్రీశైలం యాదవ్, రాజా రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజగూడెంలో నూతన బోర్‌వెల్ పనులకు శ్రీకారం

- ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి





**వికారాబాద్ ఆగస్టు 31, నేటి శుభోదయ :**
వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నంబర్ 10 అనంతగిరిపల్లి బలిజగూడెంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన బోర్‌వెల్ పనులు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, TJMU గౌరవ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బలిజగూడెం ప్రజల తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని బోర్‌వెల్ మంజూరు చేయించినందుకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బోర్‌వెల్ పనులను స్వయంగా దగ్గరుండి ప్రారంభించిన ఆయన, త్వరలోనే బలిజగూడెం ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రెడ్యానాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు, పవన్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బలిజగూడెం ప్రజలు పాల్గొన్నారు.

# ఖర్గే సభ అనంతరం 'శుద్ధీకరణ' పై పోలీసులకు ఫిర్యాదు

- దళితుల గౌరవాన్ని కించపరిచే చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ములుగు, ఆగస్టు 31, నేటి శుభోదయ :**
ములుగు: ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న బహిరంగ సభ అనంతరం నిర్వహించిన 'శుద్ధీకరణ' కార్యక్రమంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ములుగు ఎస్సైకి కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు ఫిర్యాదు చేశారు. హల్ద్వానీ రామలీలా మైదానంలో ఆగస్టు 8న మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభ అనంతరం, అదే ప్రదేశంలో ఆగస్టు 10న 'శుద్ధీకరణ' పేరుతో హవన్, యజ్ఞం నిర్వహించడాన్ని ఫిర్యాదుదారులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థించిన ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మహేంద్ర భట్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాల నిరోధక చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ములుగు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు తూర్పుంటి రాజు ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు కావంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ ఫిర్యాదు సమర్పించారు. దళితుల గౌరవం, రాజ్యాంగ హక్కులు, సామాజిక సమానత్వ పరిరక్షణ కోసం ఫిర్యాదు చేసినట్లు తూర్పుంటి రాజు తెలిపారు,ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సిహెచ్. కనకరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుతారి మహంకాళి, కజీర్ నర్సి, మల్లేష్, తాడెం ఐలయ్య, తాడెం నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇతర పార్టీలకు చెందిన 60 మందికి పైగా యువకులు బిఆర్ఎస్‌లో చేరిక



**చైతన్యపురి ఆగస్టు 31, నేటి శుభోదయ**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిన యువకులు.ఎల్.బి.నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన యువ నాయకులు మణికంఠ మరియు వారి మిత్రులు ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తోట మహేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తోట మహేష్ యాదవ్ నూతనంగా పార్టీలో చేరిన యువకులకు స్వాగతం పలుకుతూ, బి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఎల్.బి. నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలి

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి - సీపీ సుమతి**



**మల్కాజిగిరి కమిషనరేట్, ఆగస్టు 31 :** వినాయక ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగోల్‌లోని పీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆమె ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐపీఎస్ హాజరయ్యారు. ఎంఎంసీ అదనపు కమిషనర్, మల్కాజిగిరి జోనల్ డీసీపీలు, జోనల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కరోడీజీ, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన మార్గాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. నిమజ్జన మార్గాల్లో విద్యుత్ తీగల సమస్యలను పరిష్కరించడం, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, నిమజ్జన ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై సమీక్షించారు.అదేవిధంగా నిమజ్జన పాయింట్ల వద్ద ప్రొఫెషనల్ స్విమ్మర్లు, క్రేన్లు, తగిన లైటింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి, ట్రాఫిక్ మళ్లింపు, పోలీసు బందోబస్తు, శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధిత శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువులు కలుషితం కాకుండా పర్యావరణహిత పద్ధతుల్లో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.వినాయక ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు, జీహెచ్ఎంసీ, విద్యుత్, హైడ్రా తదితర శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీ సుమతి సూచించారు.

# రాజ్యసభ సభ్యులు డాక్టర్" కె. లక్ష్మణ్ చేతుల మీదుగా ఈశ్వరప్ప హోమియోపతి హాస్పిటల్ ఘన ప్రారంభం



**హైదరాబాద్; ఆగస్టు, 31 (నేటి శుభోదయ) :** హైదరాబాద్ చిక్కడపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వరప్ప హోమియోపతి హాస్పిటల్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. డాక్టర్ దండేపు బసవానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్,ఆర్. కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు యం. అనిల్‌కుమార్ యాదవ్, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మురళి గోపాల్, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సీపాల్ మధుకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మురళి శ్రీనివాస్ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.అలాగే డా. ఎన్. లింగరాజు, ప్రొఫెసర్ డా. జి. చంద్రశేఖర్‌రావు, డా. మధు వరణాసి, ఎం.ఎన్. రాజు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దండేపు బసవానందం మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన హోమియోపతి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులు ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాంపల్లి బీజేపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య
# అభివృద్ధి చేతకాక బిజెపి కార్యాలయంపైన దాడుల..?

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.**

**రాజేంద్రనగర్,ఆగస్టు 31, నేటి శుభోదయ :** నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు దూకుడుగా వచ్చి దాడికి పాల్పడటం అత్యంత హేయమైన,ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య.ఈ ఘటనను భారతీయ జనతా పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడి అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ,ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీకి వస్తున్న ప్రజా మద్దతును చూసి ఓర్వలేకనే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శిస్తున్నారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులకు ఏమాత్రం స్థానం లేదన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక భౌతిక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ నాయకుల అసహనానికి నిదర్శనం అని ఆయన హెచ్చరించారు.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను,నాయకులను బెదిరించడం ద్వారా మా పోరాటాన్ని ఆపలేరు.ఎన్ని దాడులు జరిగినా ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.తెలంగాణలో శాంతియుత రాజకీయ వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది.పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.బీజేపీ కార్యకర్తలను,బీజేపీ కార్యాలయాలను ముట్టుకోవాలంటే ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఎదుర్కోవాలి.దాడులు,బెదిరింపులతో బీజేపీని అణచివేయడం ఎవరి తరం



కాదు అని ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు!.

# సదాశివపేట మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం విజయవంతంగా పూర్తి

**సంగారెడ్డి, ఆగస్టు 31, నేటి శుభోదయ**

సదాశివపేట మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం ఈరోజు విజయవంతంగా నిర్వహించబడింది. సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా ఆరోగ్యం, పట్టణ సుందరీకరణ తదితర అంశాలపై మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు సంబంధిత అధికారులు విస్తృతంగా చర్చించారు.పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడం, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.జనరల్ బాడీ సమావేశంలో పట్టణ అభివృద్ధి మరియు సుందరీకరణకు సంబంధించి పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.




★ సదాశివపేట పట్టణంలోని ప్రధాన జంక్షన్ల వద్ద ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసి సుందరీకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

★ NH–65 బైపాస్ రోడ్డు సదాశివపేట టౌన్ ఎంట్రన్స్ వద్ద భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయడంతో పాటు, జంక్షన్ డెవలప్‌మెంట్ పనులను చేపట్టి పట్టణ ప్రవేశ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నిర్ణయం తీసుకున్నారు.

★ పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని, నిమజ్జన కార్యక్రమం సజావుగా మరియు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన పారిశుద్ధ్య, విద్యుత్, తాగునీరు, రహదారులు, భద్రత తదితర ఏర్పాట్లు చేపట్టేందుకు నిర్ణయించారు.

★ సదాశివపేట పట్టణంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే రాష్ట్ర పండుగలైన దసరా మరియు బతుకమ్మ పండుగలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించారు.

★ పట్టణంలో ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట్ల వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఫుట్‌పాత్‌లు మరియు ఇతర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

★ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన జంక్షన్ అభివృద్ధి మరియు ఇతర సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నారు.పారిశుద్ధ్య విభాగానికి సంబంధించి పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.

★ సదాశివపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న 125 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రమాద బీమా (Accidental Insurance) సౌకర్యం కల్పించేందుకు జనరల్ బాడీ ఆమోదం తెలిపింది. ప్రమాదవశాత్తు మరణం సంభవించిన సందర్భంలో ఒక్కో కార్మికుడికి రూ.10 లక్షల బీమా సౌకర్యం అందేలా చర్యలు చేపట్టనున్నారు.

★ మున్సిపాలిటీలో పనిచేస్తున్న 105 మంది కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు శాశ్వత గుర్తింపు కార్డులు (Permanent ID Cards) అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

★ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అవసరమైన పారిశుద్ధ్య పరికరాలను అందుబాటులో ఉంచి, ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

★ పట్టణంలో పెరుగుతున్న పారిశుద్ధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న JCB సరిపోకపోవడంతో, భవిష్యత్ అవసరాల కోసం మరో JCB వాహనాన్ని కొనుగోలు చేసేందుకు జనరల్ బాడీ ఆమోదం తెలిపింది.

★ పట్టణంలో దోమల నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అవసరమైన Spray Machines కొనుగోలు చేసి అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు.జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన వివిధ అభివృద్ధి అంశాలను పరిశీలించి, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టేందుకు సదాశివపేట మున్సిపాలిటీ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.సదాశివపేట పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, సురక్షితంగా మరియు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620